ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone. Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ · గోరా శాస్త్రి

కోట్లాది ప్రజలు విశ్వసించే
అప్టికల్ ప్యాలెస్
సర్వప్రమాణాలతో వస్తువులు అందించే ప్యాలెస్
* అత్యంత అధునాతన కాంట్రాస్ట్ లెన్సుల సెంటర్
* వ్యక్తిగత శ్రద్ధ
* ఆప్టోమెట్రిక్ క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్
* కంటి నిపుణులచే అధిక నేత్ర పరీక్ష
* అధునాతన ఫ్రేమ్స్ మరియు గెలాక్సీ గ్లాసులు
ఫోన్ నెం: 42508 గ్రామ్స్: "OPTICIANS"
అబిడ్స్ రోడ్, హైదరాబాద్ ఆం.ప్ర
(Khan & Sons)

పంపుటి: 16 పంచిక 40 * సికిందరాబాద్ 11-11-1975 మంగళవారం * 6 పేజీలు 25 పైసలు

నదీజలాలపై ఒప్పందాలకు తుదిరూపం ఇవ్వడానికివచ్చే నెల ఢిల్లీలో సమావేశం

జగజీవన్‌రామ్ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 10

నదీజలాల వివాదంపై ఇటీవల రాష్ట్రాల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందాలకు తుదిరూపమివ్వడానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ డిసెంబరు19న ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నేడు ఢిల్లీ నుండి తిరిగివచ్చిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 19నాటి సమావేశంలో కుదిరిన ఒప్పందం పార్లమెంటు ఆమోదంకోసం పార్లమెంటుకు సమర్పిస్తారని చెప్పారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇదివరకే మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలతో ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు ఉత్తర మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీనరేశ్‌తో కూడా చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇతర రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్యపై ఒప్పందం కుదిరినందుకు ప్రధాని, ఇతర కేంద్ర నాయకులు హర్షం ప్రకటించారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వ్యవసాయ మంత్రి ముఖ్యమంత్రులందరినీ ఇచ్చి పుచ్చుకొనే ధోరణినవలంబించాలని ఉద్బోధించారని ఇదేవిధంగా పరిహరించుకోగలమని కూడా పరిష్కరించుకోవాలని వారు హితవు చెప్పారని శ్రీ వెంగళరావు తెలిపారు.

మధ్యప్రదేశ్‌తో కుదుర్చుకున్న ఒప్పందంక్రింద రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రాజెక్టును వెంటనే చేపట్టగలదని ప్రాజెక్టు క్రింద ఖమ్మంజిల్లాలోని నూగూరు, భద్రాచలంతాలూకాలలో 40,000 యకరాల భూమి సాగుకాగలదని ఆయన ప్రకటించారు.

ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలు కుదిరినందువల్ల అనేక ప్రాజెక్టులకు అవరోధాలు తొలగిపోయాయి కాబట్టి వాటిని నిర్మాణానికిపుడు కావలసిన నిధులు వసూలు కుదుర్చుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యగా ఉండదని ఆయన అన్నారు.

ఒక్క టి. యు. సి. అనగా శతకోటి ఘనపుటడుగుల వినియోగంలోకి తీసుకురావడానికి 200 కోట్ల రూపాయలు కావాలని ముఖ్యమంత్రి వివరించారు.

సహారీ ఈశ్వరీప్రసాద్ నియమించినవల్ల కార్మికుల సాంకేతిక సలహాదారుడు నవంబరు 20న శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుత్శక్తి ప్రాజెక్టులను పరిశీలించగలరని ఈ ప్రాజెక్టులకోసం పనూడీ అనే నియా ఆర్థిక సహాయంఇవ్వడానికిఅంగీకరించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు సహాయంకోసం కూడా ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

భారీవర్షాలవల్ల కొన్ని ప్రాంతాలలో పంటలు దెబ్బతిన్నా రాష్ట్రంలో మొత్తం మీద పరిస్థితి బాగానే ఉన్నదనీ నష్టం కొన్నిచోట్ల 5మండి 10శాతందాకా ఉండవచ్చుననీ అవసరమున్నచోట సహాయం అందజేయవలసిందిగా కలెక్టర్లను ఆదేశించడమైనదని ముఖ్యమంత్రి తెలిపారు.

కాలువలు లేక చెరువుల క్రింద సాగు జరిగిఉన్న భూమిని స్థిరం గతవంత్సరం 82లక్షల యకరాలుండగా ఈ సంవత్సరం 99లక్షలకు పెరిగినదని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

వర్షాలవల్ల చెడిపోయిన ధాన్యాన్ని కొనడానికి ఆహారకార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణదని లేనట్లయితే రైతులు నష్టపోగలరని ఆయన అన్నారు.

చెక్‌రక్షణ మంత్రి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పిటిఐ)

భారత రక్షణమంత్రి స్వరణ్‌సింగ్ ఆహ్వానంపై చెకోస్లొవాకియా రక్షణమంత్రి జనరల్ ఇంగ్‌మార్సెస్‌జుర్ ఐదు రోజుల పర్యటనపై ఇక్కడికి వచ్చారు.

జనరల్‌జుర్ ఆయనతో వెంట వచ్చిన పదిమంది అధికారుల బృందానికి పాలం విమానాశ్రయంలో రక్షణమంత్రి స్వరణ్ సింగ్, రక్షణశాఖ ఉపమంత్రి జె. వి. పట్నాయక్, రక్షణశాఖ కార్యదర్శి డి. ఆర్. కోహ్లి, రక్షణ సామగ్రి ఉత్పత్తిశాఖ కార్యదర్శి ఎం. ఎం. నేగి, విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖ అధికారులు స్వాగతం చెప్పారు.

చెనిక, వైమానిక, నౌకాదళ ప్రధానాధికారులు చెక్‌రక్షణమంత్రికి స్వాగతం చెప్పారు. పదాతిదళం పటాలం ఒకటి గౌరవవందనాన్ని అర్పించింది. ఢిల్లీలోని చెక్ రాయబారి జెనాక్‌త్రిలిక్ చెక్ జాతీయులు ఆయనకు స్వాగతం చెప్పారు.

మాటతప్పినందున గంగా స్నానం, అన్నదానం

పశేపూర్, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

పశేపూర్, అమరావాద్, పీరాగర్ గ్రామాలలోని దాదాపు రెండు వేల మంది హరిజనులు గడచిన మార్చిలో హోలీ పండుగ ఆనంతరం చేసిన వాగ్దానాన్ని నిలుపుకున్నారు. మద్యాన్ని సేవించమని వారు చేసిన వాగ్దానాన్ని ఒకేఒకడు నిలిబెట్టుకోలేకపోయారు. వాగ్దానాన్ని భంగం చేసినందుకు గాను అతను గంగా స్నానం చేసి 25 మంది అనివాసాలకు అన్నదానం చేశాడు.

మద్యాన్ని సేవించనని వాగ్దానం చేసి నిలబెట్టుకొనని వారిని సంపు బహిష్కారం చేయాలనే ఉద్యమాన్ని పశేపూర్‌లోని మద్యనిషేధ సాంఘిక అధ్యయన కమిటీ చేపట్టింది.

వాగ్దాన భంగాలకు సంబంధించిన సరియైన సమాచారం ఇచ్చే వారికి 25 రూపాయల బహుమతి ఏకరాన్నికూడా అధికారికంగా ప్రకటించింది.

స్వతంత్ర రాజ్యంగా అంగోలా అవతరణ

లండన్, నవంబర్ 10 (ఎ.ఎస్.పి; ఎ. పి)

అంగోలా నేటిరాత్రి 12 గంటల నుండి స్వతంత్ర రాజ్యంగా పరిగణింపబడుతుందని అంగోలాలోని పోర్చుగీస్ హైకమిషనర్, వైస్ అడ్మిరల్ లియోనెల్ కార్డోసో నేడిక్కడ ప్రకటించారు.

వైస్ అడ్మిరల్ కార్డోసో నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రభుత్వ భవనంలో అకస్మికంగా ఏర్పాటుచేసిన ఉత్సవంలో అంగోలా ప్రజలకు అంగోలాను అప్పగించారు.

పోర్చుగీస్ సైన్యాలు పోర్చుగీస్ పౌరులు పోర్చుగీసు పోర్చుగీస్ యుద్ధ నౌకలు పోర్చుగీసు పెళ్ళిపోతానని వైస్ అడ్మిరల్ కార్డోసో నేటి మధ్యాహ్నం జరిగిన సభలో ప్రకటించారు.

వైస్ అడ్మిరల్ కార్డోసో నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రభుత్వ భవనంలో అకస్మికంగా ఏర్పాటుచేసిన ఉత్సవంలో అంగోలా ప్రజలకు అంగోలాను అప్పగించారు.

పోర్చుగీస్ అధికారులతో సమావేశం అయిన తర్వాత ఈ ప్రకటన

బారువా నేడు లండన్ పయనం

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా వారంరోజుల పర్యటన కార్యక్రమంలో రేపురాత్రి బయలుదేరి లండన్ వెడుతున్నారు.

శ్రీ బారువా ఈనెల 18న ఢిల్లీకి తిరిగి వస్తారు.

ప్రధానికి ఘనస్వాగతానికి ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 10

కార్మికశాఖ కమిషనరు అధ్యక్షులు నవంబరు 19 న సచివాలయంలోని కమిటీ హాలులో సమావేశం. ఉద్యోగుల సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. కార్మికశాఖ మంత్రి శ్రీ తారకయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో శ్రీ టి. అంజయ్య ప్రసంగిస్తూ నవంబరు 17 న ప్రధాన మంత్రికి సాగతం చెప్పడంలో పాల్గొనడం కార్మికశాఖ కార్యక్రమాలు అధిక సంఖ్యలో వారిచేతుల మీదుగా జరిగేలా చూడవలసిన బాధ్యత ఈ రోజుల్లో ప్రతి ఉద్యోగిపైనా ఉన్నదని అన్నారు.

పెద్దపల్లి పట్టణవాసులకు మంత్రి శ్రీజి. వెంకటస్వామి, శ్రీమతి జె. వెంకటరావు, ఎ. ఇందిరారెడ్డి, యస్. వెంకట్రామిరెడ్డి, శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (మంత్రులు) శ్రీ యస్. ఎ. గిరి ఎం. ఎ ముఖ్యమైనవి. ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇదే దాదాపు సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ వీరభద్రరావు ప్రసంగిస్తూ నవంబరు 17 న ప్రధాని మంత్రి పర్యటన కార్యక్రమం వివరాలను తెల్పారు.

పాలస్తీనా విమోచన సంస్థ గుర్తింపు ప్రసక్తి లేదు

ఇజ్రేల్ ప్రధాని పునరుద్ఘాటన

జెరుసలెం, నవంబరు 10 (రాయిటర్)

మధ్యప్రాచ్యం సమస్య పరిష్కారానికి తిరిగి ఏర్పాటుచేసే జెనీవాసమావేశంలో పాలస్తీనా విమోచన సంస్థకు ఎక్కడా సభ్యత్వం నిరాకరించినట్లయితే తాము ఆ సదస్సులో పాల్గొనలేమని ఇజ్రేల్ ప్రధాని ఇత్జాక్ రాబిన్ నిన్న మంత్రివర్గ సమావేశంలో చెప్పారని తెలిసింది.

పాలస్తీనా విమోచన సంస్థను తాము గుర్తించబోమని ఇజ్రేల్ ఉపవిదేశాంగ మంత్రి ప్రకటించిన విషయాన్ని ప్రధాని రాబిన్ నిన్నటి సమావేశంలో పునరుద్ఘాటించినట్లు మంత్రివర్గానికి సమాచారం అందించారని చెప్పారు.

యాసిర్ అరాఫత్ నేతృత్వంలో పాలస్తీనా విమోచన సంస్థ ఇజ్రేల్ ఉనికిని అంగీకరించి, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి తీర్మానాలు 242, 338 లను అంగీకరించి, పాలస్తీనా ప్రజల స్వయంనిర్ణయ హక్కుకు మద్దతు ఇస్తే తప్ప పాలస్తీనా విమోచన సంస్థతో చర్చలు జరపడానికి ఇజ్రేల్ సిద్ధంగా లేదని ప్రధాని రాబిన్ అన్నట్టు ఈ వర్గాలవారు చెప్పారు.

విమానం కూల్చడం ద్వారా ఆత్మహత్యకు యువకుని యత్నం

కేవలవార్త, సిస్పారి, నవంబర్ 10 (ఎ.పి)

రెండు సీట్ల విమానాన్ని దారిదోపిడీకి యత్నించిన యువకుడు పోలీసుల కాల్పులతో అయన మరణించాడు.

సహకార సంస్థల నిర్వహణ నిధులు బారియెత్తున పెరుగుదల

బొంబాయి, నవంబరు 10 (పి టి ఐ)

అన్నిరకాల సహకార బ్యాంకులు, వరతి సంఘాల నిర్వహణనిధి 1974 జూన్ ఆఖరునాటికి 693 కోట్ల నుండి 6.365 కోట్లకు పెరిగింది.

సహకార సంస్థల పత్యత్వం కూడా 60 లక్షలమంది 5 కోట్ల 80 లక్షలవరకు పెరిగింది.

భారతదేశంలో సహకారోద్యమాన్ని గురించిన అంకెలను నేడు రిజర్వుబ్యాంకు ప్రకటించింది.

ప్రాథమికవ్యవసాయ సహకార వరతి సంఘాల విషయంలో మాత్రమే అభివృద్ధి పరిమితంగా జరిగింది. 1974 జూన్‌నెలాఖరునాటికి అవి 362 నుండి 1.53.8033 పెరిగాయి. వీటిలో 1.35.707 వరతి సంఘాలు గ్రామాల జనాభాలో 86 శాతం అవసరాలు తీర్చడానికి పనిచేస్తున్నాయి. బాటివత్యత్వం 3 కోట్ల 50 లక్షలు.

ప్రాథమిక సహకార వరతి సంఘాలు బాకీపడిన మొత్తాలు 443కోట్లకు పెరిగాయి మొత్తం రుణాలలో ఇది 42 శాతం. అదే

(మిగతా 3వ పేజీలో)

భావే మానదీక్ష వచ్చేనెల 25న పరిసమాప్తి

నాగపూర్, నవంబర్ 10 (పి.టి.ఐ.)

మూడురోజులపాటు జరిగే అఖిలభారత భూదాన రజతోత్సవ సభలు డిసెంబరు 25న వార్ధా సమీపంలోని పౌనార్‌లో ప్రారంభమౌతాయి.

గత సంవత్సరం డిసెంబరు 25నుండి మౌనదీక్ష పాటిస్తున్న ఆచార్య వినోబాభావే ఈ సభలు ప్రారంభం కావడంతో తమ మౌన దీక్షను విరమిస్తారు.

జైలులో కోతి మృతి పట్ల విచారంగా ఖైదీల నిరాహారం

వకేడ్ (యు పి) నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

లోపం మరణించడంతో స్థానిక జైలులో వారంతా విచారగ్రస్తులై ఒకరోజు భోజనం మానేశారు.

లోటు అంటే ఎవరూకాదు. పెద్దకోతి అది దశాబ్దంగా జైలుజీవనంలో భాగమైపోయింది. తనకోతిచేష్టలతో ఖైదీలకు వినోదం కలిగిస్తూ ఉండేది. మనుషులకు బాగా అనుకరించేది.

జైదీలు కొన్నికోతులను, ఉడుతలను పక్షులను, పిల్లులను పెంచుకోవడానికి జైలు అధికారులు అనుమతిస్తారు. ఇవి ఖైదీలకు వినోదం కలిగిస్తూ ఉండేవి. మనుషులకు బాగా అనుకరించేవి.

జైదీలు కొన్నికోతులను, ఉడుతలను పక్షులను, పిల్లులను పెంచుకోవడానికి జైలు సూపరింటెండెంట్ చెప్పారు.

ఈ పెంపుడు జంతువులు ఒకోసారి పరిపాలన సందిగ్ధమైన చిక్కులుతెచ్చి పెడుతున్నాయని ఆయన చెప్పారు.

సహారా యాత్రికుల తిరుగు ప్రయాణానికి హసన్ ఆదేశం

మొరాకో స్పెయిన్‌ల మధ్య అంగీకారం కుదిరిన సూచన

అగాదిర్, నవంబరు 10 (రాయిటర్)

స్పానిష్ సహారాలోకి వెళ్ళిన వేలాది మంది "శాంతి యాత్రికుల"ను యాత్ర ముగించి బయలుదేరిన చోటికి తిరిగి రావలసిందని మొరాకోరాజు హసన్ గత రాత్రి ఆదేశించారు. సహారాపై స్పెయిన్ కోగల విధానాన్ని ఇతర మార్గాలద్వారా పరిష్కరించుకోవడానికి వీలుగా వెంటనే తిరిగి బయలుదేరి రావలసిందని ఆయన గతరాత్రి రేడియో ప్రసంగంలో యాత్రికులను ఆజ్ఞాపించారు. దక్షిణ సహారాపై మొరాకోకుగల హక్కును రుజువు పరచుకోవడానికి రెండు లక్షల మందికి పైగా మొరాకో ప్రజలు సహారా సరిహద్దులోపలికి పైపు పడకొండు కిలోమీటర్లదూరం వెళ్ళి శిబిరాలను ఏర్పరచుకున్నారు. ముందుకు రావీయకుండా వేలాదిమంది స్పెయిన్ సైనికులు అక్కడవారిని ఎదిరించారు.

ఈ వివాదంపై స్పెయిన్‌తో ఒక విధమైన ఒప్పందం కుదిరినట్టు గత రాత్రి ప్రసంగంలో రాజు హసన్ సూచనప్రాయంగా తెలియపరిచారు.

"ఒకరిపై ఒకరికి విశ్వాసం లోపించి ఉంటే పరిశీలనాన్ని వారించిఉండేవాళ్ళం కాదు. కోరుకున్న పరిశీలనాన్ని, లక్ష్యాన్ని మేము సాధించాము" అని హసన్ అన్నారు.

"మన శాంతి యాత్రవల్ల తలపెట్టిన ప్రయోజనం సిద్ధించినది. సమస్యను వేరే మార్గంలో పరిష్కరించుకోవడానికి వీలుగా బయలుదేరినచోటికి తిరిగి చేరుకోండి" అని యాత్రికులకు హసన్ విజ్ఞప్తిచేశారు. యాత్రికులు బయలుదేరిన తర్వాయాకు వెంటనే తిరిగి రావలసిందని ఆయన మూడుసార్లు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా తొలిసారిగా "శాంతియాత్రికులను ఆజ్ఞాపిస్తూ తాను రేడియో ప్రసంగంచేసిన తర్వాయాకు తానుకూడా చేరుకోగలనని ఆయన వెల్లడించారు.

అనుకున్న సంఖ్యలో మూడింట రెండొంతుల మంది యాత్రికులు ఒక పోర్టు.

ఫోర్డ్-బ్రెజ్నేవ్ సమావేశానికి అవకాశాలు మృగ్యం

వాషింగ్టన్, నవంబర్ 10 (రాయిటర్)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బ్రెజ్నేవ్‌తో ఈ సంవత్సరాంతంలోగా శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు కానరావడంలేదని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నిన్న ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూ చెప్పాడు.

ఉభయదేశాల మధ్య ఆయుధాల పరిమితి ఒప్పందం జరగడానికి అనేకచిక్కు సమస్యలు అడ్డుతగులుతున్నాయనీ, అ ఒప్పందం జరిగిన తర్వాతగాని శిఖరాగ్ర సమావేశానికి కావు ఉండదనీ పోర్డు అన్నాడు.

బ్రెజ్నేవ్ గత జూన్, జూలై నెలల్లో అమెరికా సందర్శించవలసియున్నది. కాని ఒప్పందాన్ని గురించిన రెండవదశ చర్చలు చాలా మందకొడిగా సాగుతూ ఉండడంవల్ల శిఖరాగ్ర సమావేశం తప్పని పరిగా వాయిదాపడుతున్నది. బ్రెజ్నేవ్‌తో సమావేశం కోసం తొందరపడి ఈఒప్పందంలో తప్పటడుగులు వేయదలచుకొనలేదు అన్నాడు పోర్డు. బచ్చితంగా ఫలానా తేదీన ఒప్పందం జరగాలని తొందరపడే కంటే సక్రమమైన ఒప్పందం చేసుకొనడం మంచిదని భావిస్తున్నామన్నాడు పోర్డు.

స్పానిష్‌సహారాలో సమితి పాలనప్రతిపాదనకు నిరాకరణ

న్యూయార్క్, నవంబర్ 9 (ఎ.పి)

స్పానిష్ సహారాలో రెఫరెండంద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనేవరకు సమితి తాత్కాలిక పాలనకు అంగీకరించమని తాము చేసినప్రతిపాదనను మొరాకో నిరాకరించిందని సమితి ప్రధాన కార్యదర్శి కుర్ వాల్డెమ్ తెలిపారు.

స్పానిష్ సహారాలోకి మొరాకో ప్రజల యాత్రమానమని సమితి చేసిన అభ్యర్థనను హసన్ రాజు నిరాకరించినా మొరాకో ప్రజల యాత్ర కేవలం శాంతియుతమైన పూర్వకమైనదిగా ఉండగలదని ఆయన తెలియచేసినట్టు సమితి ప్రధాన కార్యదర్శి భద్రతామండలికి తెలియచేశారు.

బంగ్లాదేశ్ సైన్యాధికారులకు మంత్రిత్వశాఖల విభజన

కలకత్తా, నవంబర్ 10 (పి. టి. ఐ)

బంగ్లాదేశ్ అధ్యక్షుడు సైనిక ప్రధాన సేనాధికారి శ్రీ ఎ. ఎం. సయీమ్ నేడు వివిధ మంత్రిత్వశాఖల బాధ్యతలను అప్పగించారు. అధ్యక్షుడు స్వయంగా రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, ఫైనాన్స్, న్యాయం, పార్లమెంటరీ వ్యవహారాలు తానే చూస్తారు.

తక్కిన మంత్రిత్వశాఖలు త్రివిధ సైనిక దళాల ప్రధానాధికారులకు అప్పగించారు.

మేజర్ జియావుర్‌రహ్మాన్ ఆర్థిక, దేశీయాంగ, పారిశ్రామిక, వాణిజ్య, సమాచార, ప్రసార, విద్య, వైద్యశాస్త్ర, సాంకేతిక, ఆణుశక్తి శాఖలు చూస్తారు.

కమాండర్ ముషర్‌రఫ్‌హుసేన్ రేవులు, నౌకా వాణిజ్య, కమ్యూనికేషన్లు, రోడ్డు రవాణా, రైల్వేలు, వరదలనిరోధం, ఆదాయం, చేపల పరిశ్రమ మొదలయిన శాఖలు చూస్తారు.

తర్వాత ఎయిర్ వైస్ మార్షల్ ఎ. యం. తవాబ్‌కు విమానయానం టూరిజం, అంతరిక్షం, ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, పునరావాస శాఖలున్నవి.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మున్షీ రాజీనామా

కలకత్తా నవంబర్ 10 (పి. టి. ఐ)

అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రియరంజన్ దాస్‌మున్షీ నేడు రాజీనామా చేశారు.

తన రాజీనామా లేఖను అనుకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాకు ఈ నెల 5 నే పంపానని అయితే అధిష్ఠాన వర్గం ఇంకా ఆమోదించలేదనీ ఆయన తెలియజేశారు.

తన లేఖలోని అంశాలను ఆయన వివరించలేదు.

కేశవానందభారతి కేసుపై సుప్రీంకోర్టు పునఃపరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి.టి.ఐ)

రాజ్యాంగం మౌలికస్వరూపసమగ్రతకు అధికారం పార్లమెంటుకు ఉన్నదా లేదా అనే కీలకమైన రాజ్యాంగవివాదాన్ని పరిష్కరించడానికి మొత్తం పదమూడుమంది జడ్జీలతో కూడుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు సమావేశమై 1973లో కేశవానందభారతి కేసులో ఇచ్చిన మెజారిటీ తీర్పుపై పునఃపరిశీలన ప్రారంభించినది.

కోర్టుముందు ఏడుప్రశ్నలున్నాయి. ఇందులో ఐదు ప్రశ్నలు రాజ్యాంగ సవరణలకు సంబంధించినవి. ఇందులో సంబంధించిన చిక్కుల వివరాలను పరిష్కరించిన తరువాత 11:10 నిమిషాలనుండి కోర్టు వాదనలు వినడం ప్రారంభించినది.

ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్. రే కాక ఈ వాదనలు వింటున్న పూర్తి కోర్టులోని ఇతర న్యాయమూర్తులు వీరే ఇవి: శ్రీయుతులు హెచ్.ఆర్. ఖన్నా, కె.కె. మాథ్యూ, ఎం. హెచ్. బేగ్, వై.వి. చంద్రచూడ్, పి.ఎన్. భగవతి, బి.ఆర్. కృష్ణఅయ్యర్, పి.కె. గోస్వామి, ఎన్.ఎల్.ఉరేచ్ వారియా, యస్. మురార్జీ, జస్టిస్ ఎన్.సి.ఎస్. షింగ్వీల్.

అటార్నీ జనరల్ కాకుంటా అన్ని రాష్ట్రాల అడ్వొకేట్ జనరల్సు ఈ కేసు విచారణకు హాజరుకావలసినదిగా ఆదేశించారు.

జమ్మూకాశ్మీర్ న్యాయశాఖ సోయి మంత్రి శ్రీ డి. యస్. కాలూర్ కూడా హాజరవుతున్నారు.

దరఖాస్తుదారుల తరఫున శ్రీ ఎ. ఎస్. పార్కీవాలా హాజరవుతారు.

కోర్టు పరిశీలించే అంశాలు అనే. కేశవానందభారతి కెసులో తీర్పయిందిన మాదిరిగా రాజ్యాంగ సవరణ చేయడంలో పార్లమెంటు అధికారాలు పరిమితమైనవా.

రాజ్యాంగం ఆదేశిస్తున్న లక్ష్యాలు ఇచ్చిన తీర్పు సరైనదా.

కర్ణాటక ప్రభుత్వం వాదన

కేశవానంద భారతి కెసులో నిర్ణయించబడిన ప్రకారం రాజ్యాంగమౌలిక అంశాల సిద్ధాంతానికి లోబడి రాజ్యాంగం ఏతత్వకరణలేక సవరణలనైనా పార్లమెంటు మార్చవలసి ఉంటుందనే వాదన భారత రాజ్యాంగ నిర్మాణపాత్రి లక్ష్యాలనుబట్టి వచ్చినదికాదని, జాతి భారతీయ వ్యవస్థ ప్రజాస్వామిక వ్యవస్థగానికి విస్తృతమైనదని సుప్రీంకోర్టుకు అందచేసిన లిఖిత వాఙ్మూలంలో కర్ణాటక ప్రభుత్వం అభిప్రాయ పడింది.

రాజ్యాంగం ప్రకాశప్రాయానికి అకాంక్షలు పరిపక్వంగావుండాలికాని అదిమార్పు దానికివీలులేని చెయాలా లే ఉండరాదని కర్ణాటక ప్రభుత్వం పేర్కొన్నది.

రాజ్యాంగంద్వారా సంక్రమించిన అధికారాలనుపరిరక్షించుకొని పార్లమెంటు రాజ్యాంగ స్వరూపస్వభావాలను నిర్ణయించేదిగా ఉండాలేకనే పార్లమెంటు అధికారాలు పరిమితులు ఉన్నాయి. ఇందులో ప్రధానమైనది న్యాయస్థానాలు పరిమితులను కల్పించడం వాని పరిధిని దాటి వ్యవహరించడమే అవుతుందని. ఇది ఏతత్వాన్ని రాజ్యాంగ స్వభావానికి తగదని కర్ణాటక ప్రభుత్వం అభిప్రాయపడింది.

పార్లమెంటు అధికారాలను పరిమితం చేయడం సవరించడం అనేది ప్రజలు ఎన్నికలలో తమ అభిమతాన్ని వ్యక్తం చేయడం ద్వారానే చేయడం సరియైన పద్ధతి కాగలదని కూడా కర్ణాటక ప్రభుత్వం సూచించింది.

చెన్నంజర్ తొలగింపునకు ముఖ్యసలహాదారుల మధ్య విభేదాలే కారణమని ఫోర్డు వివరణ

వాషింగ్టన్, నవంబర్ 10 (రాయిటర్)

ముఖ్యసలహాదారుల మధ్య విభేదాలే షెస్లింజర్ తొలగింపునకు దారితీశాయని ప్రెసిడెంటు ఫోర్డు చెప్పాడు. ఈ విభేదాల వల్ల పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగానే రక్షణమంత్రి షెస్లింజర్‌కు ఉద్వాసన చెప్పవలసివచ్చిందని ఆయన నిన్న అమెరికా టెలివిజన్‌కిచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. ప్రెసిడెంటుగా బాధ్యతలు నిర్వహించడానికి ప్రశాంతమైన పానుకూలమైన వాతావరణం ఉండాలని ఆయన అన్నాడు. ఇందునిమిత్తం పాలనా వ్యవస్థలో ఎట్టి ఉద్రిక్తతలూలేకుండాచూడవలసిన అవసరం కలిగిందని ఫోర్డు అన్నాడు.

మారణాయుధాలకు సంబంధించిన సంభాషణల విషయంలోనూ, మధ్యప్రాచ్యం సమస్య పరిష్కారం విషయంలోనూ గల రెండు ప్రధాన విదేశీవిధానాలపై విదేశాంగమంత్రి కిసింగర్‌కు, రక్షణమంత్రి షెస్లింజర్‌కు మధ్య అంగీకారం కుదిరిందని ఆయన అన్నారు.

కాని విభేదాలు ఉద్రిక్తతలు పెరుగుతూనేవచ్చాయని అదిలో తన విధులనిర్వహణకు అనువైన ప్రశాంత వాతావరణం సృష్టించుకోవలసిన అగత్యం ఏర్పడిందని ప్రెసిడెంటు ఫోర్డు అన్నారు.

అనేక విషయాలపై కిసింగర్‌కూ, షెస్లింజర్‌కూ తీవ్రవిభేదాలున్నట్టు ఇంతకు ముందు వార్తలలో తెలియవచ్చింది. విధ్వంసక రాకెట్లను ఇజ్రేల్‌కు సరఫరా చేసే విషయాన్ని పరిశీలించవలసిందని కిసింగర్ చేసిన సూచనపై కూడా ఉభయులమధ్య తీవ్రవిభేదాలున్నట్టుతెలిసింది.

తన స్వీయనిర్ణయం మేరకే షెస్లింజర్‌కు ఉద్వాసన చెప్పడం జరిగిందని ఇందులో ఇతరులెవ్వరి ప్రమేయంలేదని ప్రెసిడెంటు ఫోర్డు అన్నాడు. కిసింగర్, ఇతర సహచరులు తనసీనియర్‌కి వురికొల్పారన్న వాదనను ఆయన త్రోసిపుచ్చారు.

చమురు బావుల అన్వేషణకు వేరొక డ్రిలింగ్ నౌక

న్యూఢిల్లీ, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

బొంబాయి సాగరతీరం చమురుబావుల అన్వేషణకు చమురు, సహజ వాయువుల కమిషన్ వేరొక డ్రిలింగ్ నౌకను ఒక అమెరికా సంస్థ నుండి అద్దెకు తీసుకుంటున్నది. ఈ అమెరికా కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవలి ఒక ఏడాది ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

రాబోయే ఏడాది ఆరంభంలో ఈ డ్రిలింగ్ నౌక బొంబాయితీరాలవెంబడి వినియోగిస్తారు. ఈ నౌకను రోజువారీ అద్దె 25 వేల అమెరికన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ డ్రిలింగ్ నౌకతో కలిపితే మొత్తం నాలుగు నౌకలు బొంబాయి తీరంలో చమురుబావుల తవ్వకంకొరకు పనిచేస్తాయి.

పంచాంగం

మంగళవారం-నవంబరు 11

సర్వజిత్ సంవత్సర దక్షిణాయన శరదృతు కార్తీక బహుళ అష్టమి మధ్యాహ్నం గం॥ 12-41 నిమిషాల వరకు తదుపరి నవమి ధనిష్ఠ రాత్రి గం. 12-34 నిమిషాల వరకు తర్వాత శతభిషం వర్జ్యంలేదు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభప్రదము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్ కూడ శుభము కాదు.

మధ్యాహ్నం సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ బహిరంగ సభలకూ శుభము కాదు.

ఆంధ్రభూమి

మంగళవారం, నవంబర్ 11

ముందు కర్తవ్యం

వేరు జాతిలో సర్వత్రా కానవస్తున్న క్రమశిక్షణ మున్ముందు సడలిపోకుండా ఇప్పుడున్నట్లే భవిష్యత్తులో కూడా కొనసాగాలన్నారు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ:-దీపావళిపండుగనాడు జాతి వెలిగించిన దీపాలు దేశ భవితవ్యానికి వెలుగుబాట కావాలన్నారు:- ఆదివారం నాడు తన నివాసగృహంవద్ద జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆమె పై మాటలు అన్నారు:- నవసమాజ నిర్మాణానికీ, జాతి భవితవ్యాన్ని తీర్చిదిద్దడానికీ కులమతాలు, ప్రాంతీయ తారతమ్యం లేకుండా అందరూ పాలుపడాలన్నారు:- అయితే నూతన సాంఘిక వ్యవస్థను చిటికలో సాధించడం సాధ్యం కాదు:- ధనికులు, పేదలు అన్న తారతమ్యం లేకుండా, కులాలు మతాలు అనే వ్యత్యాసాలతో సంబంధం లేకుండా సర్వులకూ సమానావకాశాలూ, సమాన న్యాయం చేకూర్చాలి:- ఆ ధ్యేయాన్ని అందుకోవడానికి ప్రతి భారతీయుడు దీక్షా కంకణం ధరించాలి:-అంతకు క్రితంరోజున కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతిపార్లమెంటు సభ్యుడూ అప్రమత్తంగా ఉండి సాంఘిక పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాల విజయానికి చేయూతనివ్వాలన్నారు:- దేశానికి నేడు రాజకీయ సుస్థిరత, ఆర్థిక ప్రగతి, సాంఘికన్యాయం కావాలి:- వీటి సాధనకోసమే ప్రధాని 20సూత్రాల కార్యక్రమాన్ని రూపొందించారు:- ఆ సంగతి సభ్యులకు గుర్తుచేస్తూ ప్రధాని స్వవిషయం ఒకటి చెప్పారు:- సాధారణ రాజకీయ వేత్తలకూ, తనకూ మన దృక్పథంలోనూ, ఆలోచనా సరళిలోనూ బోలెడంత వ్యత్యాసముందన్నారు:- "నేను ఒక రాజకీయ వేత్తనని నేనెప్పుడూ భావించలేదు:- కొన్ని పరిస్థితులు ఈ రంగంలోకి నన్ను తీసుకొని వచ్చాయి" అన్నారు:- గతాన్నీ, నేటికి రాజకీయాలలో చాలా మార్పు సంభవించిందన్నారు.— రాజకీయ రంగంలో నేను అధికారతృష్ణ లేదా ప్రాబల్య తృష్ణ, కానవస్తున్నదనుకోవద్దు:- వ్యక్తిగత అధికారం, గ్రూపు అధికారం, కులానికి అధికారం, వర్గానికి అధికారం విడిచిపుచ్చుట నే చరిస్తున్నదన్నారు:- అయితే రాజకీయాలలో ఇది ఒక భాగం మాత్రమే:- ఆ రకం రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ సర్వవిధాలా అతీతంగా ఉందన్నారు:- కాంగ్రెస్ పార్టీకి రాజకీయాలంటే అర్థం ప్రజాసంక్షేమ సాధన అన్నారు:- సాంఘిక జీవన పరిణామంతో పాటు, ఆర్థిక ప్రగతి, అందరికీ సమానంగా వస్తుత్పత్తి పంపకం జరిగితే తప్ప దేశంలో రాజకీయ సుస్థిరత, ఏకమత్యం ఏర్పడనేరవన్నారు:- వీటి సాధనలో కనక కాంగ్రెస్ తప్పటడుగు వేస్తే రాజకీయ సుస్థిరతకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు:- వాటి సాధన కోసమే 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం రూపొందించబడింది:-

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం బ.తీర్మానాన్ని ఆమోదించింది:— అందులో ఒక చోట ఇలా ఉంది:-"దేశ భద్రతకు, సుస్థిరతకు భంగం కలిగించాలనుకునే ఇంటి శత్రువులను, బయటి శత్రువులనూ వోడించడానికి ఒకటే మార్గం:- ఆర్థికంగా దేశం స్వావలంబనం సాధించాలి:- దానికోసం ఉద్దేశించిన 20 సూత్రాల కార్యక్రమాన్ని దీక్షగా, త్వరితంగా అమలుజరపడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం ధరించింది":- ఏవిధంగా చూచినా ఆ కార్యక్రమందిగ్విజయంగా త్వరగా అమలుజరగాలి కనక అందుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేయడం అవసరం:- ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటేదాన్ని అమలుపరచలేదు:-కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ బాధ్యతని స్వీకరించాలి:- దానితోబాటు ప్రజల్ని ఉపేక్షితుల్ని చేసి వాళ్ళ సహకారాన్ని కూడా కూడగట్టుకోవాలి:- ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర వహించినా తక్కిన అభ్యుదయ శక్తులను కూడా సమీకరించాలి:-యువజన వర్గనులు, సమగ్రులు, ప్రగతిశీలులు, కాంగ్రెస్ పార్టీలోనే కాక తక్కిన అభ్యుదయ పార్టీలలో కూడా ఉన్నారు:- 20సూత్రాల కార్యక్రమాన్ని అమలు జరపడానికి రాష్ట్ర స్థాయినుండి బ్లాక్ స్థాయివరకు ఏర్పాటుచేసే కమిటీలలో అలాంటి వారికికూడా చోటు ఉండాలి - ప్రచారం అనేది కార్యసిద్ధికి తోడ్పడాలి:- ప్రచారంతోనే ఆగిపోతే ఉదరు ప్రజలు నిరాశచెందుతారు:అలాంటిపరిస్థితి రానీయకూడదు:-అందుకోసం ఎక్కడికక్కడ పర్యవేక్షక కమిటీలను నియమించాలి:- ఉదాహరణకు పెట్రోలుకూపన్ నిషేధం తీసుకుందాం:-దీనివిషయంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు చేసినా కేంద్ర శాసనం కూడా అవసరమైంది:- పెట్రోలు చాకిరీ ఇప్పటికీ అక్కడక్కడ కొనసాగుతూనే ఉంది:- అలాంటి సంఘర్షణలను పనిగట్టి ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావడానికి ఎక్కడికక్కడ కమిటీలు అవసరం:- వాటిలో సాంఘిక సేవకులకూ, యువజన సంఘాలకూ, ఉపాధ్యాయులకూ, ప్రాతినిధ్యం ఇవ్వాలి:-అయితే సమర్థతకు, నిజాయితీకు ప్రసిద్ధిచెందిన వారిని మాత్రమే ఎంపిక చేయడం అవసరం:-మహిళలతో వాళ్ళు కూడా ఎంతో ఉపకరిస్తుంది:- ఈ విధంగా అభ్యుదయ సర్వాలనన్నింటినీ సమీకృతం చేయాలి గాని కేవలం ప్రభుత్వయంత్రాంగం మీదనే ఆధారపడరాదు:- ప్రభుత్వ యంత్రాంగం మందకొడిగా పనిచేస్తే ఆ సంగతి పాలకులకు తెలియజేస్తే సంతోషిస్తాం:-అనగా ప్రజలను ఉత్తేజపరచి వారి నామమాత్రిక శక్తిని కార్యక్షేత్రంలో వినియోగించాలి.

టాంజానియాలో భారత సహాయంతో చమురు అన్వేషణ

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి.టి.ఐ)

మన దేశానికి చెందిన చమురు సహజ వాయువుల కమిషన్ టాంజానియాలోని సాంగో దీవులలో చమురు నిక్షేపాలకోసం వెదుకుతున్నది. ఏ చోటైనా చమురు నిక్షేపాలు కనుగొనబడితే తమ దేశానికి ఇంధనపరమైన స్వయంసమృద్ధి సాధించడానికి ఆ దేశం ప్రయత్నిస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు రెండు కోట్ల రూపాయల విలువ చేసే కాంట్రాక్టును టాంజానియా పెట్రోలియం అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు ఎస్. బాలాంగా, భారతదేశం తరఫున చమురుసహజవాయువుల కమిషన్ చైర్మన్ బి. పి. ప్రసాద్ సంతకాలు చేశారు. ఈ కంట్రాక్టుకు ఉభయదేశాల ఎదురుచూపులాంటిది ప్రాయంగా ఆచోటిండవలసిన ఉంది.

ఈ చమురు బావుల త్రవ్వకంలో అనుభవం, శిక్షణపొందే నిమిత్తం టాంజానియా సిబ్బందికూడా పాల్గొంటారు.

ప్రధాని నిధికి విరాళాల సేకరణకు కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, నవంబర్ 10

ప్రధాని సహాయనిధికి కనీసం ఐదు వేల రూపాయలు వసూలుచేసి ఈనెల 1న ఇక్కడికివచ్చిన శ్రీమతి ఇందిరాగాంధీకి అందజేయదానికై బాలాపేటలో ఇటీవల జరిగిన సమావేశంలో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

రాష్ట్ర చర్మపరిశ్రమబోర్డు చైర్మన్, మాజీ మంత్రి శ్రీ పి. రాజసింహం ఈ కమిటీకి అధ్యక్షులు శ్రీయుతులు బాబురావు, జి. సూర్యనారాయణరెడ్డి (కార్యనిర్వాహక అధ్యక్షులు) ఎస్. సత్యయ్య, పి. నరహరి, డాక్టర్ కె. నరహరి, వి. బాబర్ లాల్ శర్మ (ఉపాధ్యక్షులు) వి. రామారావు (ప్రధాన కార్యదర్శి) రాజారాం (కార్యదర్శి) పి. మహేశ్వర్ (ఆర్గనైజింగ్ కార్యదర్శి) ఎం. ఎస్. ఎల్లయ్య (కోశాధికారి)

చేవెళ్ళ సమితి సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, నవంబర్ 10

చేవెళ్ళ సమితి ప్రత్యేక సర్వసభ్య సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ వి. నరసింహారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమితిలోని గ్రామ పంచాయతీల కార్యకలాపాలను, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సాధించిన పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించారు. కానన సభ్యులు శ్రీ వి. కృష్ణమోహన్‌రావు అధికార అనధికార ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు.

కణితి హరిజనవాడకు విద్యుచ్ఛక్తి సౌకర్యం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, నవంబర్ 10

విశాఖజిల్లా కణితిగ్రామంలోనిహరిజన పేటకు 4500 రూపాయల వ్యయంతో విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడం జరిగింది. రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగిసూర్యనారాయణలాల ఇటీవల తమ నివాసంలో సౌకర్యానికి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో కానన సభ్యులు శ్రీ వి. సత్యానిరావు, కలెక్టర్ శ్రీ జయ కారశ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

కలకత్తాలో స్కూలు వరండా కూలగా 11 మంది మృతి

30 మందికి తీవ్రంగా గాయాలు

కలకత్తా, నవంబరు 10 (యుఎన్ఐ)

ఉత్తర కలకత్తాలో నేటి తెల్లవారుజామున ఒక స్కూలు భవనంలోనివరండా హఠాత్తుగా కూలగా ఆరుగురు శిశువులు, నలుగురు పిల్లలతోసహా మొత్తం 11 మంది మరణించారు. మరికొద్దిమంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ వరండాలో పిల్లందరూ నిద్రపోతున్న సమయంలో ఒకటారీ పెచ్చి వరండా స్తంభాలకు రీతిగా వరండా పైకప్పు అంతా కూలిపోయింది:ప్రమాదం సంభవించింది.

"ఇంతటి దారుణమైన ప్రమాదం ఇటీవల ఎన్నడూ జరగలేదని చూచినవారందరూ అనుకుంటున్నారు.

ఈ ప్రమాదానికి కారణమైన లారీలో గొర్రెలను నింపుగా ఎక్కించి తీసుకొని పోతున్నట్లు తెలియవచ్చింది.

ఇరాక్ ప్రతినిధి వరం ఇండియా పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 10 (యు.ఎన్.ఐ)

ఇరాక్ ప్రతిపక్ష నిర్మాణ ఇండియా సందర్శన కార్యక్రమం వాయిదా పడింది. పది రోజుల పర్యటన కార్యక్రమంలో ఈ ప్రతినిధివర్గం నిన్న ఉదయం ఇక్కడకు రావలసి ఉన్నది.

నరజాతికి వానరజాతి సేవ

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పిటిఐ)

నరజాతి ఆరోగ్యానికి వానరజాతి మహత్తర త్యాగం చేస్తున్నది. మెదడంతా విద్యుత్ సూదులు తరింపలేని పొట్టేలుతున్నా, ఒడలంతా మందులు, మరుగు పదార్థాలు ఇంకా విష రసాయనాలు ప్రవహిస్తున్నా నిశ్చలంగా ప్రయోగశాలలలో శాస్త్రవేత్తల వైద్య సహకారం కోసం ప్రాణాలు విడుచుతున్న కోతులు నిజంగా త్యాగ జీవులే! దాదాపు ఒకటి రెండోకాదు-ప్రపంచవ్యాప్తంగా జీవశాస్త్ర సంబంధమైన పరిశోధనలకు ప్రయోగాలకు చేలాది కోతులు ప్రాణాలు ధారపోస్తున్నాయి.

అయితే శాస్త్రవేత్తలు వీటిని నిరాదరణ కోసం వంపుతున్నారా? కాదేరాదు ఈ ప్రయోగాలేమీ లేకపోతే మనకు కలిగిన పోలియోవాక్సిన్ లేదు. మనిషి ప్రాణాన్ని కాపాడే మహత్తరమైన టీకాలు పి ఎ జి లో మనకోసం లభిస్తున్నాయంటేఅది కోతుల త్యాగ పరిణామేనని చెప్పవచ్చును. ఎందుకంటే ఈ టీకాలన్నీ దాదాపు ప్రయోగశాలలో మొదట కోతులపై ప్రయోగించి పరీక్షించినవే. పిల్లలు ఎలుకలు. కుందేళ్లకూడా ప్రయోగాలకు వాడుతున్నా శరీరశాస్త్రవేత్తలు కోతులనే ఎక్కువగా పరిశోధనలకు ఎంచుకుంటారు.

ప్రపంచంలోతొలిసారిగా కోతులపై పరిశోధనలకు సంబంధించి భారత శాస్త్రీయ సైన్సు అకాడమీ ఇటీవల ఒక నివేదిక విడుదలచేసింది. 14 దేశాల నుండి వందమంది శాస్త్రవేత్తలు హాజరైన ఈ సదస్సు తరవాత ఇంకా ఎక్కువగా పరిశోధనలకు కోతుల అవసరమవుతాయనిఅభిప్రాయపడింది కోతులపై ఈప్రయోగాలు ఎక్కువగా జరుపడానికి ముఖ్య కారణం శరీర నిర్మాణంలోను, రక్తంలోను మనిషికోతికి దగ్గరిపోలిక ఉండడమే. శ్రీలంకా కళేబరాలదగ్గరనే కోతులుకూడా ఉండడం మరో విశేషం.

'మనిషిపై చేయదలచుకున్నప్రయోగాలకు ప్రత్యామ్నాయంగా, కోతిని మాత్రమే ఉపయోగించాల్సి వస్తుంది' అని ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్త శ్రీ ఎం.ఆర్.ఎన్. ప్రసాద్ అన్నారు. ఇండియా, అమెరికా, రష్యా, కెనడా, యూరప్‌దేశాలలో ఈ విధమైన ప్రయోగాలకు దాదాపు ఒక లక్ష 60 వేల కోతులను వాడినట్టు ఆయన వెల్లడించారు.

పాష్టికాహార సంబంధమైన ప్రయోగాలకుకూడా వానరజాతి ఉపయోగపడుతున్నట్టు ఈ సదస్సులో పాల్గొన్న హైదరాబాద్ పాష్టికాహార పరిశోధనా సంస్థ ప్రతినిధి డాక్టర్ బి.వాని తెలవడి పేర్కొన్నారు. క్రమేపీ అంతరించిపోతుందా కోతుల సంతతి కాపాడబడుతుందా అనేవుడు శాస్త్రవేత్తలు సదస్సులో సూచించారు.

చౌకఇళ్ల నిర్మాణానికి కొత్త పద్ధతులకై జిట్టి సూచన

న్యూఢిల్లీ నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

సాధ్యమైనంత తక్కువధరకు ఇండ్లు నిర్మించడానికి వీలుగా కొత్తకొత్త పద్ధతులు, సమానాలు, పద్ధతులను ప్రవేశపెట్టవలసిందిగా ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జిట్టి నేడు ఇంజనీర్లకు సూచించారు.

"తక్కువవ్యయంతో ఇండ్లనిర్మాణం" అనే అంశంపై జాతీయ గృహనిర్మాణ సంస్థ, ప్రాంతీయ గృహనిర్మాణ కేంద్రం ఉమ్మడిగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక తర్కాగోష్ఠిని ప్రారంభిస్తూ ఆయన పై సూచన చేశారు.

పట్టణ ప్రాంతాలలో నివసించు పేదలు ఇనుము పంటివాటికి కొరత ఏర్పడడమే కాకుండా ధరలు కూడా అధికంగా ఉన్నవి. కాబట్టి స్థానికంగా లభించే వనరులను వినియోగించుకొని ఇండ్లు నిర్మించాలని ఉపరాష్ట్రపతి అన్నారు.

స్వల్పవ్యయంతో ఇండ్లునిర్మించడానికై జాతీయ స్థాయిలో ఒక పద్ధతి రూపొందించాలని ఆయన సూచించారు.

దేశంలోని మనుష్య శక్తిని సంపూర్ణంగా వినియోగించుకునేవిధంగా ఇండ్ల నిర్మాణం జరగాలని ఆయన అన్నారు. ఇండ్ల నిర్మాణంలో యంత్రాల వినియోగం వల్ల నిరుద్యోగ సమస్య ఎదురవుతుంది కాబట్టి ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.

కేంద్ర గృహనిర్మాణ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రమారావయ్య అధ్యక్షత వహించారు.

జాతీయ గృహనిర్మాణ విధానాన్ని రూపొందించడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తక్కువ ఖర్చులో ఇండ్లనిర్మాణానికై మిడిమిడి జ్ఞానంగలవారు జరిపే పరిశోధనల పట్ల అప్రమత్తంగా ఉండాలని మద్రాస్‌లోని స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ రిసెర్చి సెంటర్ డైరెక్టర్, గృహనిర్మాణ వ్యవహారాల నిపుణులు ప్రొఫెసర్ జి. ఎస్. రామస్వామి ప్రజలను హెచ్చరించారు.

స్వల్పవ్యయంతో గృహ నిర్మాణానికి సంబంధించిన కొత్తపద్ధతులు జరగుతున్నట్టు అప్పుడప్పుడు కొంతమంది మిడిమిడి జ్ఞానంగలవారు వస్తుంటారు. సంస్థలు ప్రకటించడం జరుగుతున్నది. అయితే వారి పద్ధతుల ప్రకారం కట్టిన ఇండ్లు దృఢంగా లేవు. అవి ఎక్కువకాలం ఉండలేక పోయాయి. నిర్మాణం జరిగిన కొద్ది రోజులకే కూలిపోయాయని అయనవివరించారు.

కరుణాకరన్ వైదొలగాలని తోరడం లేదు

ఢిల్లీ వార్తలపై ఆంథోని ఖండన

కొచ్చిన్, నవంబర్ 10 (యు.ఎన్.ఐ.)

కేరళ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ మంత్రివర్గం నుండి వైదొలగాలని లేదా హోదాలో త్యాగాన్ని పరణకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయాలలో అధిక సంఖ్యాకులు కోరుతున్నట్టు ఢిల్లీనుండి వెలువడినవార్త నిరాధారమైనదని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంథోని ప్రకటించారు.

నిన్న ఇక్కడి ఏర్పాటయిన పత్రికా గోష్ఠిలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ శ్రీ కరుణాకరన్‌ను విమర్శించే పద్ధతికి కాకు నాయకులెంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.

మంత్రులను, మంత్రుల శాఖలను మార్చే ఇలాంటి కార్యక్రమాలలో కాంగ్రెస్‌కుకూడా పాల్గొనలేదని ఆయనస్పష్టం చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో "సంస్థాగతమైన చిన్న సమస్యలు" లేకపోలేదు. అయితే పరస్పర చర్చలద్వారా వీటిని పరిష్కరించుకోవచ్చునని శ్రీ ఆంథోని అన్నారు.

ప్రధాని విజయం పట్ల నగర కిరాణా వర్తకుల హర్షం

హైదరాబాద్, నవంబర్ 10

ఎన్నికకేసులో ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీ విజయంపట్ల హైదరాబాద్ సిటీలో కిరాణా వర్తకుల సంఘం హర్షాన్ని ప్రకటించింది. ఇటీవల జరిగిన ఒక అత్యవసర సమావేశంలో ఈ మేరకు ప్రధానిని అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు. ఈ విషయాన్ని ఈసంఘం అధ్యక్షులు శ్రీ టి. జగన్నాథం ప్రకటనద్వారా తెలియచేశారు.

ప్రధానికి శ్రీ సంజీవ సంఘం అభినందనలు

సికింద్రాబాద్, నవంబర్ 10

ఎమర్జెన్సీలోని ఇందిరాగాంధీ శ్రీ సంజీవసంఘం ఇటీవల అత్యవసర సమావేశం జరిపి ఎన్నికలకేసులో విజయం పొందిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అభినందనలను తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు. సంఘ అధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రధాని విజయం పేదప్రజల విజయమని అభివర్ణించారు. ఈనెల 17వ తేదీన ప్రధాని ఇక్కడకు వచ్చేసే సందర్భంలో ఏర్పాటుచేసే స్వాగతసభలో మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

భూసార రక్షణకు పర్వత సానువుల్లో అనాపచెట్ల పెంపకం

న్యూఢిల్లీ, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

హిమాలయ పర్వతాలలో (ప్రారంభమై ఆ తరువాత దేశంలో ప్రవహించే అన్ని పెద్ద నదుల నీటిపారుదల క్షేత్రాలలో భూసార రక్షణకు అనాపచెట్ల నాటడం చాలా ఉపయోగకరమని స్పష్టమైనది.

వర్షంగాలుండే ప్రదేశాలలో, నేల ఎక్కువ పారపంతంగాలేని ప్రదేశాలలో అనాప బాగా పెరుగుతుంది. ఈ చెట్లు దవానలానికి గురయ్యే ప్రమాదం మాత్రం ఉంటుంది.



శ్రీలంక స్కోరు 5 వికెట్లు నష్టానికి 191 పరుగులు

హైదరాబాద్, నవంబర్ 10 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

ఇక్కడ బాలాబహదూర్ స్టేడియంలో శ్రీలంక భారత జట్లమధ్య నేడు మూడవ రోజున జరిగిన క్రికెట్ అనధికార టెస్టు పోటీలో నేడు ఆట ముగిసే సమయానికి శ్రీలంక జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 191పరుగులు చేసింది

ఇండియా జట్టు నిన్న మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 491 పరుగులు చేసిన దృష్ట్యా ఇండియా జట్టుకా బ్యాటింగ్‌ను అప్పగించడానికి శ్రీలంక జట్టు ఇంకా 82 పరుగులు చేయవలసియున్నది.

రాంజీట్రోఫీ పోటీలో విదర్భ స్కోరు 106 పరుగులు

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ.)

నేడిక్కడి రెండవరోజున రైల్వేజట్టు విదర్భజట్టుపర్యటన జరిగిన దక్షిణమండలం రాంజీట్రోఫీ పోటీలో రెండవ ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి విదర్భ జట్టు నాలుగు వికెట్లనష్టానికి 106 పరుగులు చేసింది.

ఎస్. నజీబిలిబ్యాటింగ్-58, ఇప్రూవ్ అలీ బ్యాటింగ్-36, సర్దార్‌ఖాన్ 4/16

అంతకుపూర్వం మొదటి ఇన్నింగ్స్‌లో రైల్వేజట్టు 194 పరుగులుచేసి ఆంతా ఆవుటయ్యారు. విదర్భ స్కోరు 172పరుగులు.

చేవెళ్ళలో జిల్లా స్థాయి ఆటల పోటీలు సమాప్తి

హైదరాబాద్, నవంబర్ 10

చేవెళ్ళలో మూడు రోజులపాటు జరిగిన హైదరాబాద్ జిల్లాస్థాయి ఆటలపోటీలు మొన్న ముగిశాయి. దేవస్థానమంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న ఒక సభలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. జిల్లాలోని వివిధ పాఠశాలలనుండి దాదాపు 800 మందివిద్యార్థులు ఈపోటీలలో పాల్గొన్నారు.

శ్రీనరసారెడ్డిమాట్లాడుతూ ఆటలపోటీలు ఏర్పాటుచేయడంవల్ల పోటీలలో పాల్గొనే విద్యార్థులు మున్నగుగ్రీకారాలలో క్రమశిక్షణ, సమైక్యభావం వృద్ధిజెందుతాయని అందుచేత గ్రామీణ ప్రాంతాలలో ఆటల పోటీలను ప్రోత్సహించాలని అన్నారు. చేవెళ్ళలో ప్రభుత్వస్థలాలున్నప్రాంతాలలకు వాటిని ఆట స్థలాలుగా కేటాయించాలని పిల్చే అభ్యర్థనలను తాను ఉదారంగా పరిశీలించగలమని అయనహామీ ఇచ్చారు.

ఈసభకు రాష్ట్ర క్రీడామండలి వైస్ చైర్మన్ శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎమ్. భోజరెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి ఆటల పోటీల నిర్వహణకై చేవెళ్ళలో 13 వేల వ్యయంతో ఒక ఆటస్థలాన్ని ఏర్పాటుచేసి నట్లు చెప్పారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అయన అభినందించారు.

కానసభ్యులు శ్రీ వి. కృష్ణమోహన్‌రావు ఆటలపోటీల నిర్వాహకులను అభినందించారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ బి. రామచంద్రారెడ్డి జిల్లాస్థాయి ఆటల పోటీలను గురించిన నివేదికనుసమర్పించారు. సమితి అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డికూడా ప్రసంగించారు. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ బి. వెంకయ్య వందన సమర్పణ చేశారు.

పేదలకు న్యాయ సహాయానికై కేరళ కాంగ్రెస్ పథకం

కొచ్చిన్, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

పేదలకు న్యాయసహాయం చేయడానికై కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఒక పథకాన్ని రూపొందించినది.

శ్రీ ఎం. పి. జోసెఫ్ కన్వీనర్‌గా తొమ్మిది మంది న్యాయవాదులతో ఇందుకోసమే ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంథోని నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

కేరళ టెనెంట్స్ చట్టం వల్ల ఉత్పన్నమయ్యే వివాదాలలో లేదా కేసులలో ఈ పథకం క్రింద తొలుత కౌలుదారులకు న్యాయ సహాయం లభిస్తుంది.

ఇక హైకోర్టులోకూడా బెంచులు సిట్టింగులలో న్యాయవాదుల అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేశారు. శ్రీ ఎం. కె. మొహమ్మద్ కన్వీనర్ గాగల ఈ కమిటీ ఈ నెల 14 నుండి పనిచేస్తుందని శ్రీఆంథోని చెప్పారు.

ఇదేవిధంగా జిల్లాలలో ఏర్పాటయ్యే న్యాయవాదుల కమిటీలు వచ్చే జనవరిలో పని ప్రారంభిస్తాయని ఆయన అన్నారు.

పేదలనుండే కేవలం కోర్టు ఖర్చులు మాత్రమే వసూలుచేస్తారు. న్యాయవాదుల ఫీజు తీసుకోరు.

ఈ విషయంలో స్వచ్ఛందంగా సేవ చేయడానికై న్యాయవాదులు ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు.

భూమిలేని నిరుపేద రైతులకు ప్రయోజనం కలిగించడానికై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నూతన ఆర్థిక కార్యక్రమంలోభాగంగా ఈపథకాన్ని రూపొందించినట్టు పి.సి.సి. అధ్యక్షుడు పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్య రక్షణకే అని ఫిల్లాన్ ప్రకటన

జైపూర్, నవంబర్ 10 (పి. టి. ఐ)

దేశంలో అత్యవసర పరిస్థితి నెలకొల్పింది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికే తప్ప దాన్ని విచ్ఛిన్నంచేయడానికి కాదని స్పీకర్ జి. యస్. ఫిల్లాన్ నిన్న ఇక్కడ అన్నారు.

అర్మూరు నాల్గవ తరగతి సంఘం

అర్మూర్, నవంబర్ 10

అర్మూర్ తాలూకా ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నిర్మాణోద్యమ సమావేశము ఇటీవల జరిగినది. కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ వి. చంద్రయ్య అధ్యక్షత వహించినారు. నిజామాబాద్ జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ బి.సాంబయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అర్మూర్‌లో ఉన్న "పరాయి" మండలము నాల్గవ తరగతి ఉద్యోగుల ఇండ్ల నిర్మాణమునకై కేటాయింపవలసినదిగా జిల్లాకలెక్టరునకోరుతూ తీర్మానించారు.

జిల్లా పరిషత్‌కాలలో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు వేతన ప్రమోషన్ ఇవ్వాలని జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ బి. సాంబయ్య కోరారు.

నూతన సంవత్సర కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు:

గౌరవాధ్యక్షులు టి. బాజన్న అధ్యక్షులు, కె. గంగారాం, అబ్దుల్ కాదిర్ ఉపాధ్యక్షులు, పేక్ మహమ్మద్ కార్యదర్శి, అబ్దుల్ అన్సార్ సహాయకార్యదర్శి, శ్రీమతి యశ్వతీబాయి, మహమద్ ఇస్మాయిల్, మహీయుద్దీన్ ప్రచారకార్యదర్శులు, ఎం. అంగయ్య కోశాధికారి.

ఇండ్ల స్థలాల ధరల పరిష్కారానికై మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబర్ 10

ముషీరాబాదు పారిశ్రామిక గృహనిర్మాణుల సంఘం ప్రతినిధి బృందం ఇటీవల రాష్ట్రకార్మికశాఖమంత్రి శ్రీ.అంజయ్యను కలుసుకొని విజ్ఞాపనపత్రం సమర్పించారు. అడ్డికొనుగోలు పద్ధతులపై ఇచ్చిన ఇండ్ల స్థలాల ధరలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈసమస్యలను త్వరలో పరిష్కరించగలమని మంత్రి శ్రీఅంజయ్య వారికి హామీఇచ్చారు.

ఆకాశవాణి

బుధవారం 12-11-1975

శక 1897 కార్తీక 21

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 శ్రీ కరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పాలం పనులు 6-55 జిల్లా సమాచారాలు 7-00 జంత్ర సమ్మేళనం 7-15 ఈ పాట నేర్చుకుందాం 7-30 చిత్రసీమ 7-45 లలిత సంగీతం 8-20 సెమ్మంగుడి ఆర్. శ్రీనివాస అయ్యర్: గానం

రాష్ట్రంలో రోజుకు నాలుగువేల మంది శిశువుల జననం

కుటుంబనియంత్రణ పథకాలను పటిష్టంగా అమలు జరపాలని రాజమల్లు ఉద్బోధ

నర్సాపూర్, నవంబర్ 10

జనాభా పెరుగుదల ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకమని కుటుంబ నియంత్రణ అమలు జరపాలని రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు ఉద్బోధించారు. రాష్ట్రంలో ప్రతి దినం నాలుగువేలమంది శిశువులు జన్మిస్తున్నారని ఆయన చెప్పారు.

పంచాయతీరాజ్ మహోత్సవాల సందర్భంగా నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ రాజమల్లుఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పరిశ్రమలస్థాపనఅత్యావశ్యకమనిఅన్నారు దేశంలోని అన్ని పరిశ్రమలు 10 మంది పారిశ్రామిక వేత్తల చేతుల్లో చిక్కుకున్నాయని, ఈ పరిస్థితి ఎదుర్కోవడానికి జనరల్ సూత్రాల ఏర్పరచాల్సిన ప్రభుత్వం అమలు జరుపుతున్నదని మంత్రి వివరించారు.

మంత్రితో పాటు మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి శాసన సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ పరశురామరెడ్డి, కలెక్టర్ శ్రీ వి. జుంగ్సుగ్ ప్రభృతులు ఉపన్యసించారు. సర్పంచ్ శ్రీ జి. వీరయ్య స్వాగతం చెప్పారు. స్థానిక నాయకులు శ్రీ పిల్లిరెడ్డి కూడా ప్రసంగించారు.

ఆతరువాత మంత్రి గోమారంలో 248 ఇళ్ళ స్థలాలను మూమిలేని నిరుపేదలకు పంపిణీ చేశారు.

నాచగిరిలో నాలుగు సత్రాల నిర్మాణం

గజ్వేల్, నవంబరు 10

గజ్వేల్ తాలూకాలోని శ్రీ నాచగిరి నృసింహస్వామి ఆలయమువద్ద నాలుగు సత్రముల నిర్మాణమునకై సికింద్రాబాదు వాసులైన సర్వశ్రీ కె. నరసిములు, కె. నారాయణరావు, జి. ఈశ్వరయ్య రావు ప్రాపర్టీమెంట్ ఆర్థికసహాయం ఇవ్వడానికి అంగీకరించి భూమిపూజ కార్యక్రమం జరిపించారు. యాత్రికులకు మరికొన్ని సత్రములు కట్టడం ఎంతైనా అవసరము. ఈ సందర్భమున ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీయుం. రంగారెడ్డి, సిద్దులు తహసీల్దారు గజ్వేల్ బి. డి. ఓ. హాజరైనారు.

శ్రీ నాచగిరి నృసింహస్వామి "భజన వళి" అనేపేరుతో రచించిన పుస్తక ఆవిష్కరణ కవి శ్రీ వేముగంటి నరసింహాచార్యులవారుచేయగా, ఈ సందర్భమున జరిగిన సమావేశమునకు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీయుం. రంగారెడ్డి, సిద్దులు తహసీల్దారు గజ్వేల్ బి. డి. ఓ. హాజరైనారు.

శ్రీ నాచగిరి నృసింహస్వామి "భజన వళి" అనేపేరుతో రచించిన పుస్తక ఆవిష్కరణ కవి శ్రీ వేముగంటి నరసింహాచార్యులవారుచేయగా, ఈ సందర్భమున జరిగిన సమావేశమునకు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీయుం. రంగారెడ్డి, సిద్దులు తహసీల్దారు గజ్వేల్ బి. డి. ఓ. హాజరైనారు.

రిపబ్లికన్ విద్యార్థి సమాఖ్య మహాసభల ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాదు, నవంబర్ 10

రాష్ట్రీయరిపబ్లికన్ విద్యార్థిసమాఖ్య నిర్వహణ సమావేశం ఇటీవలఇక్కడజరిగింది. ప్రధాని అర్థికకార్యక్రమాలనుఅమలుపరచడానికై రాష్ట్రప్రభుత్వం తీసికొంటున్న అభివృద్ధికార్యక్రమాలపట్ల సమాఖ్య హర్షం ప్రకటించింది. వచ్చేనెలలోవిద్యార్థులసమాఖ్యరాష్ట్ర మహాసభలు జరపడానికి సమావేశంలో తీర్మానాన్నిఆమోదించారు. ఈమహాసభలో రాష్ట్రంలోని పలుప్రాంతాలనుండి విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారు. భవిష్యత్తులో సమాఖ్య నిర్వహించవలసిన కార్యక్రమాలను చర్చిస్తారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, సమాజాభివృద్ధికి ప్రతిపక్షం చేపట్టే కార్యక్రమాలలో సమాఖ్య పూర్తి సహకారాన్ని అందచేయడానికితీర్మానాన్ని ఆమోదించారు.

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా లేనిపోడాక్టర్ మల్లిక్, సెక్సాలజిస్టు లిస్టును సంప్రదించండి.

బలహీనతకు, సరాల బలహీనతకు నిశ్చయించి చికిత్సచేయబడును. మీ మీరు సంప్రదించి కొత్త జీవితమును, క్రొత్త బలాన్ని పొంది దాంపత్య జీవితాన్నిఆనందించండి.

కోండి: మందులు, యంత్రంలో చికిత్స చేయబడును.

మోడరన్ క్లినిక్స్

వెంకటేశ్వరాక్లినిక్స్, ఫస్ట్‌ఫ్లోర్, నారాయణగూడ చౌరస్తా, హైదరాబాద్. ఫోన్: 61401

సెల్ఫ్ ప్రైమింగ్ సెంట్రిఫెటల్ పంపింగ్ సెట్

నీటి నిండర రిసర్వాయిర్లందు మరియు బహిరంగ బావులయందు ఉపయోగానికి, పెట్రోల్, పారాఫిన్ మరియు తదితర ద్రావణములను పంపు చేయుటకు కూడ. ప్రత్యేక క్రాంక్ ఇంపెల్లర్స్ వీళ్ళ తరబడి నిరాటంక సేవను సమకూర్చును.



పంపులు వాస్ప్

ప్రతీ పనికి

వాటర్ సప్లయి స్పెషలిస్ట్స్ ప్రై. లి.

OWS104 గా.

పోస్టు బాక్స్ నెం. 1514, 7-2-200/1, మోనమంటిరోడ్, సికింద్రాబాద్-500003 ఆ.ప్ర. ఫోన్: 13889.

ఫతేనగర్‌లో పోలీసుల శ్రమదానం

హైదరాబాద్, నవంబర్ 10

పోలీసుల శ్రమదాన కార్యక్రమం క్రింద ఫతేనగర్ వద్ద నిర్మించిన రోడ్డుకు రాష్ట్ర పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి శనివారంనాడు ప్రారంభోత్సవం చేశారు. కార్మికమంత్రి జి. అంజయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రామచంద్రరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల ఎన్ని ప్రజలకుగల భయ సందేహాలను ఇటువంటి కార్యక్రమాలు తొలగించగలవని అన్నారు. పోలీసుల కృషిని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. బోజ్‌రెడ్డి అభినందిస్తూ ఈ కార్యక్రమాలకు జిల్లా పరిషత్ సహాయం ఎల్లప్పుడు ఉండగలదని హామీ ఇచ్చారు.

ఫతేనగర్ సర్పంచ్ శ్రీ కె. ముత్యాలు అధికారులకు స్వాగతంచెప్పారు. పోలీసు కమిషనర్ శ్రీ వి.వి.జి. కృష్ణమాచార్యులు, డి.ఐ.జి. శ్రీ పద్మనాభ్, లా అండ్ ఆర్డర్ శ్రీ ఎస్.బి.వి.రాజు ప్రభృతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కెమికల్ దుస్తుల తయారీ కేంద్రానికి శంకుస్థాపన

50 వేల రూపాయల వ్యయంతో ఇక్కడి ఆమీర్ పేటలో నిర్మించనున్న రక్షిత దుస్తుల తయారీ కేంద్రానికి శ్రీ శిలా సంపేమ్ కార్మికమంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ఇటీవల శంకుస్థాపన చేశారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కార్మికమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ సిస్టిసిలోంలో శిక్షణపొందిన అభ్యర్థులకు ఉద్యోగ సమాచారమిచ్చి నడిపించగానికి ప్రభుత్వం యోచిస్తున్నదని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎ. వనజాక్షి, శ్రీమతి లాంకాదాయలతో పాటు శ్రీమతులు పద్మజ్జీర్, కమారిదాయ, కమలాదేవి ప్రభృతులుకూడా పాల్గొన్నారు.

ప్రదానికి ఘనస్వాగతం ఇవ్వడానికి సన్నాహాలు

హైదరాబాద్, నవంబరు 10 (పి.టి.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల పదిహేనవ తేదీనఇక్కడకు వచ్చినప్పుడు ఘనస్వాగతమివ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రధాని తమపర్యటనలో నిర్మాణలోలోపల ఇక్కడిపోలీసు అకాడమీలో సైనిక వందనాన్ని స్వీకరిస్తారు. తరువాత ఇక్కడి నూతనంగా ఏర్పాటు చేయబడ్డ కేంద్ర విశ్వవిద్యాలయానికి "గాచిబౌలి"లో శంకుస్థాపన చేస్తారు. శ్రీమతిసోనియాగాంధీ కుమారుడు శ్రీ రాజీవ్ గాంధీ ప్రధాని ప్రకారం ఈ సమావేశంలో కేంద్ర విశ్వవిద్యాలయ కార్యాలయాన్ని వెలకొలుపుతున్నారు.

బహిరంగ సభకు అనేకమంది పారిశ్రామిక కార్మికులు హాజరౌతారని మహిళా సంఘాలు తెలియచేయాయని కార్మిక మంత్రి శ్రీ అంజయ్య నిన్న ఇక్కడి తెలియ చేశారు. ఆయన నిన్న ఇక్కడి కార్మికుల సమావేశమందు పర్యటించారు. కేంద్ర పునరావాస శాఖామంత్రి శ్రీ జి. వెంకటస్వామి రాష్ట్ర మంత్రులు శ్రీ కె. బ్రహ్మానందరావు, శ్రీ పి. పురుషోత్తంరెడ్డి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి శ్రీమతి లక్ష్మీదేవి హాజరైనారు.

మాజీ సర్పంచ్‌లకు జైలు శిక్ష

నర్సాపూర్, నవంబరు 10

గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన ఆరోపణపై మెదక్ జిల్లా కొంతపల్లి పంచాయతీ మాజీసర్పంచ్ జి. శంకరయ్యకు మేజస్ట్రేట్ ఆరునెలలకఠిన శిక్ష, 5,000 రూపాయల జుర్మానా విధించారు.

అలాగే మెదక్‌జిల్లా సిరిరం గ్రామం మాజీసర్పంచ్ రామా గౌడ్‌కు కూడా మూడునెలల కఠిన శిక్ష, మూడువందల రూపాయల జుర్మానా విధించారు. అజ్జపల్లి పంచాయతీ మాజీసర్పంచ్ బాల్రెడ్డికి ఆయన అదేనేరం కోర్టులేచేవరకు శిక్షవిధించడం జరిగింది.

సహకార నిధుల పెరుగుదల

(1వ పేజీ తరువాయి)

1973 జూన్ నెలాఖరునాటికి 37.6 కోట్లకి అనగా 368 కోట్లకు పెరిగాయి.

సహకార సంస్థల స్వంత నిధులు 358 కోట్లకు పెరిగాయి. అనగా 31 శాతం అభివృద్ధినిపొందింది. డిపాజిట్లు 89 కోట్లు. మొత్తం నిర్వహణనిధిలో అవి 8 శాతం మాత్రమే.

కేంద్ర ఆర్థిక సహాయక సంస్థలుండి ఈ సహకార సంస్థలు తీసుకున్నరుణాలు 416 కోట్లనుండి 899 కోట్లకు పెరిగాయి. గత సంవత్సరం తీసుకున్న రుణాలు మొత్తం 775 కోట్లు.

నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 18 రాష్ట్రాలకు ఇచ్చిన 691 కోట్లలో 186 కోట్లు రెండు హెక్టార్లలోపు భూమిగలవారికి, 414 కోట్లు రెండు హెక్టారుకంటే ఎక్కువ హెక్టార్ల భూమిగలవారికి 8 కోట్లు కౌలుదారుకు వ్యవసాయ కార్మికులకుసంబంధించి చేశారు.

సహకార సంస్థలు ఈ యేడు 224 కోట్ల వ్యవసాయ అవసరాలు, అందులో 178 కోట్ల ఎరువులు, 1335 కోట్ల వినియోగ వస్తువులు సంపకీచేశాయి. 20 కోట్ల వ్యవసాయోత్పత్తిని అమ్మకం చేశాయి.

1,59,808 సహకార పరపతి సంఘాలలో 18,101 పనిచేయడంలేదు. 57,104 సంఘాలు నష్టంలోనున్నాయి. ఆడిట్ చేసిన ఎలక్ట్రిక్ పంపులలో ఉంచిన సంఘాలు 14 శాతం మాత్రమే. అక్కడ 86 శాతం పి. డి. ఇ క్లాసులలోకివస్తే మరికొన్నిటికి ఏ క్లాసులేదు.

పశ్చిమ బెంగాల్ కేరళ రాష్ట్రాలలో నాలుగు కేంద్రబ్యాంకుల్ని పరిపుష్టం చేయడం కారణంగాకేంద్రసహకార బ్యాంకుల సంఖ్య 344 నుండి 341కి తగ్గింది. రాష్ట్ర సహకార బ్యాంకులు 26, కేంద్ర భూమి తనఖా బ్యాంకులు 19 యథాతథంగా ఉన్నాయి.

వ్యవసాయేతర పరపతి సంఘాలు 18771 నుండి 17389కు, గ్రేడ్ బ్యాంకులు 5470నుండి 5473కు, ప్రాథమిక భూమి అభివృద్ధి బ్యాంకులు 855 నుండి 857కు పెరిగాయి.

1973-74 సంవత్సరంలో కేంద్ర సహకార బ్యాంకులు 218 నూతన కార్యాలయాలు ఏర్పాటుచేశాయి. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కొత్త కార్యాలయాల్ని ఏర్పాటు చేశారు.

కేంద్రబ్యాంకుల నిర్వహణనిధి ఈ సంవత్సరం 1885 కోట్లనుండి 1535 కోట్లకు పెరిగింది. అందులో స్వంతనిధులు 281 కోట్లు, డిపాజిట్లు 719 కోట్లు.

ఏడు పారిశ్రామిక సహకార బ్యాంకుల నష్టం 35.985. నిర్వహణనిధి 295 కోట్లు అని తేలినవి. రుణాలు 205 కోట్లు మొత్తం బాకీలు 165 కోట్లు. అందులో 85 కోట్లు అదికంగా తీసుకున్న బకాయి మొత్తాలు.

గ్రేడ్ బ్యాంకులు 5470నుండి 5,473కు పెరిగాయి. ప్రాథమిక సహకార పరపతి సంఘాల మొత్తం నష్టం కోటి 20 లక్షలు. వీటి నిర్వహణనిధి 93 కోట్లు నుండి 787 కోట్లకు పెరిగింది. డిపాజిట్లు 477 కోట్లు ఇవి 1972-73 సంవత్సరంలో 619 కోట్లు రుణాలు మంజూరు చేయగా ఈ సంవత్సరం 718 కోట్లు మంజూరు చేశాయి. వాటిలోఇప్పటి బకాయిమొత్తం 1974 జూన్ 30నాటికి 815 కోట్లు.

నవోదయ ఆర్స్ వార్షికోత్సవం

సికింద్రాబాద్, నవంబర్ 10

నవోదయ ఆర్ట్ థియేటర్ ద్వితీయవార్షికోత్సవం సందర్భంగా శనివారంనాడు ఇక్కడి రైల్వేనిలయం నాటకమందిరంలో "అతిథిదేవుళ్ళు వస్తున్నారు" "చీమకుట్టిన నాటకం"అను రెండు నాటికలను ప్రదర్శించారు.

ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగీత నాటకఅకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కృష్ణరాజు ప్రసంగిస్తూ నాటకాల ప్రదర్శనకు నగరంలో తగినన్ని నాటకమందిరాలు లేనందువల్ల కళఅభివృద్ధి జెందడంలేదని అన్నారు. రవీంద్రభారతి, గాంధీభవన్ ప్రకాశం ఆడిటోరియమ్ ఈ రెండు మందిరాల అద్దె ఎక్కువగా ఉన్నందువల్ల సామాన్యనాటక సమాజాలకు అందుబాటులోలేవని అన్నారు ఈ కొరతతీర్చడానికై పదిలక్షల రూపాయల వ్యయంతో మరో నాటకమందిరం నిర్మించడానికి పూనుకున్నానీ అకాడమీ నాటకవిభాగం ఉపాధ్యక్షురాలు సుప్రసిద్ధ నటినటి శ్రీమతి జమున ఈ కార్యభారాన్ని స్వీకరించారనీ నటిస్తేకలిగాక డిసెంబర్‌లో అందరు నటీమణులతో ఒక మనోరంజక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని ఆయన చెప్పారు.

రైల్వేనిలయం ఆడిటోరియమ్‌లో ఏర్పాటైన ఆయన ప్రసంగిస్తూ సికింద్రాబాద్‌లో మరొక నాటకమందిరం ఇటువంటి నిర్మించడం అవసరమనీ ఇక్కడ ఉన్న 'కళాసారం'సంస్థ దీనికై సన్నాహాలు ఇదివరకే ప్రారంభించి కొంతవరకు సేకరించింది కాబట్టి ఇతరులుచేయాలని నిధి దీనికి అవసరమనుమివ్వాలని అన్నారు.

నవోదయ ఆర్ట్స్ థియేటర్ పక్షాన సూర్యచిత్రకారుడు శ్రీ ఎస్. బాలకృష్ణ వారికి రచయిత శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావుకు సన్మానం జరిగింది.

యువతుడై సత్రీదాలప్రహ్మచారియ్యవు గంజిపై గాంధీజీ, చార్మినార్, తాజ్‌మహల్ మొదలగు చిత్రాలను చిత్రించారు. కోడి గ్రుడ్డుకు నన్నని రంధ్రంచేసి ఆ రంధ్రం ద్వారా తుంచెను జొనిపి లోపల బుద్ధుని చిత్రాన్ని చిత్రించారు. శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావు టెలిఫోన్ కేంద్రంలో పని చేస్తున్నారు.

తొలుత సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ జీడిగుంట వెంకటరావు సభికులకు స్వాగతమిచ్చారు.

ఆంధ్ర నాటకరంగంలోని అరాచకానికి అసహ్యత కలుగు అర్థంపట్టినవ్యంగ్యనాటిక "మహోదధిలోరంగం" చేరుమార్చి "చీమకుట్టిన నాటకం" అనేపేరుతో ప్రదర్శించారు. రంగస్థలంపై ఈ నాటకానికి అవసరమైన అల్లరిని గొంగ్రదగోలాన్ని విరివిగానే సృష్టించారు. ఆదివిష్ణు రచన "అతిథి దేవుళ్లు వస్తున్నారు" నాటకం వక్రగా ప్రదర్శించారు. ఈ రెండు నాటికలలోనూ శ్రీ సి.వి.ఎల్. నరసింహారావు శ్రీ ఏ. అశోక్‌కుమార్ తమ పాత్రలను ఉత్తమంగా పోషించారు. "అతిథి దేవుళ్లు వస్తున్నారు"లో కవిత్రిగా శ్రీ ఎస్. ఆర్ నారి నటన ప్రశంసార్హంగా ఉంది. ఏకైక నటీమణి కుమారిజానకి నటన బాగానే ఉన్నా వాచకంలోలోపముంది. ఇదేనాటికలో మినాక్షిగా శ్రీ సుబ్రహ్మణ్యం నటన పాత్రోచితంగా ఉంది.

తణుకు పాఠశాలలో పుస్తకాల బ్యాంకుకు ప్రారంభోత్సవం

ఏలూరు, నవంబర్ 9

ఏలూరు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఇటీవల పుస్తకాల బ్యాంకు"కు ప్రారంభోత్సవం చేశారు. ప్రతిపాఠశాలలో పుస్తకాల బ్యాంకు ఆవశ్యకతను మంత్రి శ్రీ కృష్ణారావు వివరిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలనికోరారు. విద్యార్థులకొరకు రూపొందించిన "క్రమశిక్షణా నిధిరచన" అనే గ్రంథాన్ని మంత్రికి బహూకరించారు. పాఠశాల విద్యార్థిని కుమారి డి. విద్యావతి ఈ సభకు అధ్యక్షతవహించారు.

ఇక్కడి పాఠశాలలో నిర్వహించిన జూనియర్ రెడ్‌క్రాస్ శిక్షణా శిబిరానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ టి. మునలయ్య సభకు అధ్యక్షత వహించారు.

రెడ్‌క్రాస్‌సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీ ఆనందరావు అతిథులకు స్వాగతంచెప్పుతూ రెడ్‌క్రాస్ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వి. సీతారామయ్య ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

ధర పెంచకపోతే చెరుకుపంట వేయడానికి స్వస్తి

రైతుల హెచ్చరిక

విజయవాడ, నవంబర్ 10 (పి.టి.ఐ)

ప్రభుత్వం నిర్ణయించిన చెరకుధర గిట్టుబాటు ధరకాదని, దీన్ని పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ నిన్న వుయ్యూరులో జరిగిన చెరకు ఉత్పత్తిదార్ల సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

చెరకుధర పెంచకపోతే వచ్చే పంట కాలంలో రైతులు చెరకు బదులు ఇతర పంటలు వేస్తారని సమావేశంలో హెచ్చరించారు.

శ్రీమాదల అంజయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర చెరకు ఉత్పత్తి దార్లసంఘ కార్యదర్శి శ్రీ ఎం. రామనాథరావు, సభ్యులు శ్రీయుతులు ఎ.కె. ఆర్.వి. కోటేశ్వరరావు, అట్లూరికుటుంబరావు, అన్నెకోడ శ్వరరావు, దేవరకొండ వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

పణికొండలో పిల్లతల్లులకు శిక్షణ శిబిరం

హైదరాబాదు, నవంబర్ 10

రాజేంద్రనగర్ కుటుంబ శిక్షణసంక్షేమ పథకం క్రింద మణికొండలో గతఅక్టోబర్ నెల 20 వ తేదీనుండి పదిహేనురోజుల పాటు కార్మికులైనవారికి శిక్షణశిబిరం ఏర్పాటుచేశారు. గ్రామాలనుండి పదిహేను మందిని ఎంపికచేసి వారికిపిల్లలుండనియం త్రణ, శిశుపోషణ, ఆరోగ్యం, గృహవిజ్ఞానం మొదలగువిషయాలలో శిక్షణనిచ్చారు. పాష్టికాహారం తయారుచేయడంలో శిక్షణ ఇచ్చారు. సమితి విస్తరణాధికారులు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. నవంబరు మూడవతేదీన జరిగిన ముగింపు సభకు పుప్పాలగూడా గ్రామసర్పంచ్ శ్రీ పట్టయ్య అధ్యక్షత వహించారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్నవారికి బహుమతులు, సర్టిఫికేట్లు పంపిణీచేశారు. గ్రామ సేవిక శ్రీమతి దనలక్ష్మి వందనసమర్పణ చేశారు.

ఎరువుల వ్యాపారులకు జుర్మానాలు

పార్వతీపురం, నవంబర్ 10

ఎరువుల అక్రమ నిల్వలు ఉన్నందుకు విశాఖపట్నం, ఎరువులపట్నం, నెల్లూరు అత్యవసర సమయాలచట్టం సెక్షన్ 7 క్రింద స్థానిక ఎరువుల వ్యాపారులు జిల్లా కలెక్టరుకు వెయ్యి రూపాయలు, జువ్వెల సత్యనారాయణకు ఐదువందలు, ఈ కేసులపై చేయబడినకై ఈ వ్యాపారులు హాజరుగా నిలబెట్టిన పార్వతీపురం మాజీ మున్సిఫ్ వైస్ చైర్మన్ బంటుపల్లి సంపన్నాయికి క్రిష్ణపల్లి సర్పంచ్ యు. క్రిష్ణమూర్తి చెరి ఐదేసి వందలు జుర్మానా విధించారు. పార్వతీపురం జ్యుడిషియల్ మజిస్ట్రేటు మేజస్ట్రేటు తీర్పు చెప్పారు.

నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి శాఖ

పెద్దపల్లి, నవంబర్ 10

పోరంపాకు ప్రాథమిక దక్షిణ కాలువ విభాగమునకుచెందిన నాల్గవతరగతి ఉద్యోగుల పెద్దపల్లిశాఖ సర్వసభ్య సమావేశము ఇటీవల జరిగినది. ఈ సమావేశమునకు కేంద్రసంఘ కార్యదర్శి శ్రీ ఎ.తండ్రియ్య అధ్యక్షత వహించినారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రముల కార్యక్రమమును బలపర్చుచూ ఈసమావేశంలో ఏకగ్రీవముగా తీర్మానం ఆమోదించారు.

నూతనసంవత్సర కార్యవర్గ సభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు.

శ్రీ ఇంద్రయ్య అధ్యక్షులు. భద్రయ్య సహాధ్యక్షులు. షేక్ అహమద్ ఉపాధ్యక్షులు. ఎస్. బ్లయ్య ప్రధాన కార్యదర్శి. అజీజుద్దీన్ సహాయ కార్యదర్శి. షేక్ మహబూబ్. టి. శంకర్ ప్రచార కార్యదర్శులు. ఇ. మూడయ్య కోశాధికారి. పి. మురళి కార్యాలయ కార్యదర్శి.

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం నూతన కార్యవర్గం

హైదరాబాద్, నవంబరు 10

స్థానిక శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు శ్రీ అప్పా సత్యనారాయణరావు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. తాతారావ్యులు, కార్యదర్శి శ్రీ ఎం.ఎల్. నరసింహారావు సహాయకార్యదర్శి శ్రీ అక్కిరాజుఆనందరావు, కోశాధికారి శ్రీ ఆర్. మాధవరావు, గ్రంథపాలకులు శ్రీ ఆర్.ఎస్. శాస్త్రి కార్యవర్గసభ్యులుగా శ్రీ వై. లక్ష్మీనారాయణ శ్రీ ఎం. సూర్యారావయ్య, శ్రీ ఎస్. పి. గంగాధరశాస్త్రి, శ్రీ ఎస్.ఎల్.ఎన్. వారి ఎన్నికైనారు.

దీపావళి శుభవార్త!

బోంబే డైయింగ్ వారి డిస్కౌంట్ కూపన్‌లు కలవారికి ఒక అద్భుతమైన సదుపాయం.

మీకు ఇప్పుడు మీ డిస్కౌంట్ కూపన్‌లు వాడుకొనడానికి నవంబరు 30 దాకా వ్యవధి వుంది.

మీవద్ద బోంబే డైయింగ్ వారి డిస్కౌంట్ కూపన్‌లు వుంటే ఆలస్యం చెయ్యకుండా వెంటనే మీకు దగ్గరగా వున్న ఆథరైజ్డ్ స్టాకిస్టులను సమీపించి, మీరు నచ్చిన దుప్పట్లు మరియు తువ్వాళ్ళపై 20% డిస్కౌంట్‌ను పొందండి.

మీ కూపన్‌లను నవంబరు 30, 1975 తేదీలోగా వినియోగించండి.

దీపావళికి అసందంగా షాపింగ్ చేయండి స్టాక్‌లు అయిపోయే లోపుగా త్వరపడండి

బోంబే డైయింగ్

ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్:-

జూలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్

జూలూరి మ్యాన్షన్, పి. బి.

నెం. 1615, జనరల్ బజార్, సికింద్రాబాద్

టెలి. నెం. 72833, 72810 మరియు 77158

స్టాకిస్టులు:-

అనంతపూరు:- లక్ష్మి. సుభాకర్‌రోడ్ * చిత్తూరు:- అన్నపూర్ణ, బాంబే డైయింగ్ హౌస్, 11-8-14, తాలూకా ఆఫీస్ స్ట్రీట్ * బాపట్లకంచి:- వీనస్ మెయిన్‌రోడ్ * హైదరాబాదు:- అన్నపూర్ణ, 1-1-211 చిక్కడపల్లి * ఎలేండ్ అండ్ సన్స్, 186/2, కోఠి ఐడ్‌స్ట్రాండ్, ఇంద్రసేనజారి * ఖమ్మం:- హోటల్ ద్వారకా బిల్డింగ్, లకడికాపూల్, ఖమ్మం, బజార్ బాగ్ * వారంగల్, పబ్లిసిటీ * టిగ్-టాగ్, నాంపల్లి స్టేషన్‌రోడ్ సికింద్రాబాదు:- ఇంద్రీస్, రాష్ట్రపతిరోడ్ * జగిత్యాల్:- తిరుమల, టవర్ సర్కిల్, కరీంనగర్ జిల్లా * కామారెడ్డి:- దాలాజీ పత్తుల్ హోస్పిటల్ ఎదుట * ఖమ్మం:- కల్యాణ్, ప్రకాశంరోడ్ * కరీంనగర్ * ఆసిఫ్, టవర్‌రోడ్ * కొత్తగూడెం:- శ్రీలక్ష్మి, స్టేషన్‌రోడ్ * మహబూబ్ నగర్:- కల్పలత, 18 మున్సిపల్ రోడ్, క్లాక్‌టవర్ సర్కిల్ * మంచిర్యాలగూడెం:- రామకృష్ణ, పాగర్‌రోడ్ * నల్గొండ:- శ్రీనివాస, మెయిన్‌రోడ్ * నిజామాబాదు:- బిందియ, జవహర్‌రోడ్ * తిరుపతి:- స్టార్స్, 3/4 బిస్ట్రీట్ * వరంగల్:- కిరణ, శ్రీ స్వామి కనకాలమ్మ రోడ్

పోలీస్ అకాడమీ భవనాలకు 17 న ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 10

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 17వ తేదీన నగరానికి 88 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంకరపల్లిలో నిర్మించిన పోలీస్ అకాడమీ భవనాలను లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తారు.

1948 సెప్టెంబరులో రాజకార్యాలను మౌంట్ అబూలో కేంద్ర పోలీస్ శిక్షణ కళాశాలగా ఏర్పాటుచేసిన ఈ అకాడమీని ఈ సంవత్సరం ప్రారంభంలోనే హైదరాబాద్‌కు మార్చారు. ఈ అకాడమీ ఏర్పరచిన 27 సంవత్సరాలలో ప్రధాని తన పదవిని సంవత్సరంపుండబంధరెండవసారి. మౌంట్ అబూలో ఉన్నప్పుడు ఈ అకాడమీని దేశపు ప్రథమ ప్రధాని అయిన స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ సందర్శించారు.

జి.పి.ఎస్. ప్రొబేషనర్లు 27వ బ్యాచ్ శిక్షణకాలం ప్రధానిగారి చేతుల్మీదుగా పట్టాలు అందుకుంటారు. ఇక్కడికి అకాడమీ పరిధిలోని ఆర్నాలుగు శిక్షణ పూర్తిచేసిన మొదటిబ్యాచ్ ఇదేనని అకాడమీ డైరెక్టర్ ఎస్. ఎం. దియాస్ తెలిపారు. ఐ.పి.ఎస్. ప్రొబేషనర్లు రెండవబ్యాచ్ ఎదేడ్‌ను ప్రధాని సమీక్షిస్తారు. వారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న 99 మంది ఐ.పి.ఎస్. ప్రొబేషనర్లలో ఒక మహిళకూడా ఉన్నారు. శిక్షణలో ప్రతిభను కనబరిచిన అధ్యర్థులకు ప్రధాని పతకాలను అవార్డులను ఇస్తారని ఇక్కడి సంక్షేమ కేంద్రాన్ని సందర్శిస్తారని దియాస్ తెలిపారు.

ప్రధాని రాకతో పాటు అకాడమీ 27వ వార్షికోత్సవాలు జరుగుతాయి. వీటిలో వివిధ రాష్ట్రాల ఐ.డి.పి. లలో సహా 53 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ సందర్భంగా ఉద్యోగులకు ఆటల పోటీలు జరుగుతాయి. 12వ తేదీన ఆటల పోటీలకు రాష్ట్ర ఐ. జి. పి. శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. "ఇండియా పిల్లలకు తోడ్పడటంలో పోలీసుల పాత్ర" పై మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పి.వి.దాస్ ప్రారంభిస్తారు. 15వ తేదీన ఆటలపోటీలలో గెలవనివారికి రాష్ట్ర గవర్నర్ బహుమతులను ఇస్తారు.

ఒంగోలులో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సిఫార్సు

హైదరాబాద్, నవంబర్ 10 (హి.స)

ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో లభించే ఇనుపఖనిజం ఇంట్ర వాతువులను సక్రమంగా ఉపయోగించేందుకు వినియోగించేందుకు ఒక ఉక్కు ఫ్యాక్టరీ సముదాయం (స్టీల్ కాంప్లెక్స్)ను స్థాపించవలసిందని మెకాన్ సంస్థ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

ఒంగోలు ప్రాంతంలోని ఇనుపఖనిజ నిల్వలను అంచనా వేయడానికి అవసరమైన వ్యవహారాలను మెకాన్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సంస్థ తమ నివేదికను ఈనెల 7న రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు సమర్పించింది.

ఈ సంస్థ సిఫారసుచేసిన స్టీల్ కాంప్లెక్స్‌కు సుమారు 120 కోట్ల రూపాయలు వ్యయం కాగలదు. సాలీనా 1,50,000 టన్నుల వాతువులు. ప్రత్యేక రకమైన ఉక్కు లభించగలదని అంచనా. ఈ ప్రాజెక్టులో 3,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది.

ఈప్రాంతంలో లభించే తక్కువ ప్రమాణముగల ఇనుపఖనిజం మరెక్కడాలభించదని ఎస్. వాసిని అన్న రకాల వస్తువుల ఉత్పత్తికి వినియోగించవచ్చు ఈ సంస్థ అభిప్రాయం వ్యక్తంచేసింది. ప్రస్తుతం దేశములో అన్ని రంగాలలోనూ మేలిరకపు ఇనుము వాడుతున్నారు. ఈ మేలిరకపు ఇనుము ప్రత్యేకరకపువుల తయారీకిమాత్రం లభించేటట్లుగా అవకాశాలు మెరుగవుతాయి.

అల్వాల్‌లో రైతులకు వ్యవసాయ శిక్షణ

హైదరాబాద్, నవంబర్ 10

పంచాయతీరాజ్ పరిషత్తులు, మండల సంస్థల్లో నాకేంద్రనగరు జిల్లాలోగల అల్వాల్‌గ్రామంలో నవంబరు 8న రైతులకు వ్యవసాయ శిక్షణ నిరించ్రదాదు. జేసీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది. వ్యవసాయశాఖ తాయింటు డైరెక్టరు శ్రీ శ్రీనివాస్ ఈ సంవత్సరములో హెచ్చుతూ మనదేశము పంట దిగుబడిలో రష్యా ఇపాడు దేశముల పంట దిగుబడిని పోల్చిచూచిన చాల తక్కువఅన్నారు. జనాభా లెక్కల ప్రకారంగా చూచిన నేటున మనిషికి వ్యవసాయానికి 60 సెంట్లు భూమి రాలదని చెప్పారు. అందుచేత రైతులు అధికదిగుబడినిచ్చు వరి వంగడములను ఎన్నుకోవేసుకొని సరియైన అజమాయిషీచేసిన పంట దిగుబడిని సులభంగా రెట్టింపు చేయవచ్చునన్నారు. నాకేంద్ర నగరు రైతు శిక్షణకేంద్రం సహాయసంచాలకులు శ్రీ కృష్ణమూర్తి పరిపాలన సాగుపు గూర్చి చెపుతూ యువకులు ముందుకు వచ్చి వ్యవసాయ శాఖ వారితో ఎక్కువ సంబంధం పెట్టుకొని ఆధునిక పద్ధతులను తెల్సుకొని వారి పొలాలలో అవలంబించి ఎక్కువపంటలను పండించి దేశానికిఆహార కొరతను తీర్చాలని చెప్పారు. టేయర్ కంపెనీ ప్రతినిధి శ్రీ కొండలరావు పంట లపెరవడ్డు క్రిమికీటకాలనుగూర్చి చెపుతూ వివిధ సస్యరక్షణ పద్ధతులను తెల్పారు.

సమావేశానికి నాకేంద్రనగరు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ మామిడి రామారెడ్డి అధ్యక్షతవహిస్తూ మనం ఎవరి రాష్ట్ర తలను వారు సక్రమంగా నిర్వహించినచో సమస్యలు చాలా వరకు తీరుతాయని చెప్పారు. శ్రీ విజయకుమార్ జేసీస్ క్లబ్ ఆశయములను జేసీస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ సతీశ్ రాకేంద్రనగరు సమితి రైతు శిక్షణకేంద్రం సహకారంతో కార్యక్రమం ఏర్పాటు చేసారు. శ్రీ ప్రభాకర్ రావు జేసీస్ క్లబ్ తరపున కృతజ్ఞత లర్పించారు. రాత్రి పండుగ సస్య రక్షణ గూర్చి సినిమాప్రదర్శన జరిగాయి

డిసెంబరులో 315 టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ.)

వచ్చేనెలలో దేశంలో పనిచేయగానికి కేంద్రప్రభుత్వం 3 లక్షల 15 వేలటన్నుల చక్కెరను విడుదల చేయడానికి ఉత్తర్వు చేసింది. దీనిలో 2 లక్షల 25వేల టన్నులు రేషన్ ఎక్కువ 90 వేల టన్నుల మేరకు మార్కెట్‌లో అమ్మే చక్కెర ఉన్నాయి.

పశ్చిమ ఆసియాలో నౌకా నిర్మాణ కేంద్రాల స్థాపన

భారత యంగోస్థావియాలు సమష్టిగా పనిచేసే అవకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి. టి. ఐ)

పశ్చిమ ఆసియా దేశాలలో నౌకా నిర్మాణ కేంద్రాలను నెలకొల్పే విషయంలో సహకారం మరింతగా సహకరించుకొనే నిమిత్తం భారత యుగోస్లావియాలు పరిశీలిస్తాయి. పశ్చిమ ఆసియా దేశాలలో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు పిత్రమంగా ఉన్నాయని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇండియా, యుగోస్లావియా ఉభయ దేశాల వాణిజ్యమిక అర్థిక సహకారాన్ని తరిగి పునర్నిర్మించడానికి కృషి జరుగుతున్నది. ఇందులోభాగం పశ్చిమ ఆసియాలో నౌకలకొలకు పరిస్థితులకారణంగా ఈ మూడు దేశాలు ఏకస్వరం సహకరించుకోలేకపోయాయి.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో త్రైపాక్షిక సమావేశం జరుగుతుంది. భారత యుగోస్లావియా దేశాలు కలసివెళ్ళడానికి మరికొన్ని రంగాలను ఎంపిక చేస్తున్నారు. యుగోస్లావియా సాంకేతిక నిపుణులతో మధ్యాసియాలో అపోమెడికల్ యుద్ధాలు ఎదుర్కొనే పారిశ్రమను పిత్రమేమీలో తో ఇ. ప్రొడక్షన్ యూనిట్లను, మరికొన్ని పరిశ్రమలను నెలకొల్పుతున్నారు.

పెట్రోలియంసంస్థకు 245 లక్షలు లాభం

బొంబాయి, నవంబరు 10 (పి.టి.ఐ)

ప్రభుత్వరంగ సంస్థయైన హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు 1974సంవత్సరంలో 2 కోట్ల 45 లక్షలు లాభం వచ్చింది. ఈ సంస్థ షేర్లపై 15 శాతం డివిడెండ్లు ప్రకటించింది.



రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. చెంచులరెడ్డి, భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖను గత శనివారంనాడు ప్రారంభించినప్పటి దృశ్యం. అంగవికలురకు ఆయన చేత్తో నడిపే రిక్షాలు బహూకరించారు.

8 కోట్ల ఖర్చుతో జంట నగరాల నీటి సరఫరా వ్యవస్థ పునర్నిర్మాణం

1977 వరకు పథకం అమలు పూర్తి

హైదరాబాద్, నవంబర్ 10 (ఎ.ఎన్.ఐ)

ఎనిమిది కోట్ల రూపాయల ఖర్చుతో నీటి వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ జంట నగరాలలో మంచినీటి సరఫరా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి చేపట్టిన కార్యక్రమం 1977 వరకు పూర్తి కాగలదని అధికారప్రతినిధి నేడు తెలియచేశారు.

ఈ పునర్వ్యవస్థీకరణలో నీటి పైపుల వాహకశక్తిని పెంచుతారు. కొత్త ప్రాంతాలలో ప్రధానపైపులను తీసి కొత్తవి పైపులను అమర్చుతారు. పాత పైపుల స్థానే పాత ఉక్కు పైపులు, ఆర్.సి.సి. పైపులను అమర్చుతారు. ప్రస్తుతము జంట నగరాలలోని వివిధ భాగాలకు 38 అంగుళాల వ్యాసం నుండి 3 అంగుళాల వ్యాసంగల గొట్టాలు మంచినీటిని సరఫరాచేస్తున్నాయి.

ప్రస్తుతం అసఫ్‌నగర్, మీర్ ఆలం, పేకాపేటలోగల నీటిని శుద్ధంచేసే "ఫిల్టర్ బెడ్"లకు కలుపుకొని 2 కోట్ల 40 లక్షల గ్యాలన్లు, రెండుకోట్ల గ్యాలన్లు, ఎదిలక్షల గ్యాలన్లు, ఇవి గండిపేట, హిమాయత్ సాగర్ చెరువులనుండి రోజుకు 4 కోట్ల 50 లక్షల గ్యాలన్ల నీరును శుద్ధంచేసి నగర వాసులకు సరఫరా చేస్తున్నారు.

ఈ చెరువులలోని నీటిని శుద్ధంచేసే శక్తి పరిమితంగా ఉండడంవల్ల ఇటీవల అక్కడివారువల్ల ఎదురైన మరుగుదొడ్లు నీరును 150 కోట్ల క్యూబిక్ అడుగులమేరకు గండిపేట చెరువునుండి 900 కోట్ల క్యూబిక్ అడుగులమేరకు హిమాయత్‌సాగర్ నుండి వృధాగా వదలివేయవలసి వచ్చింది. ఈ పథకం వదలివేసిన నీరు గండిపేట చెరువులోనిలువచేయగల నీటికి ఒకటిన్నర రెట్లు హిమాయత్‌సాగర్ చెరువులో నిలువ చేయగల నీటికి రెండురెట్లు. ఈ నీటిని వృధాగా మూసీనదిలో వదలివేశారు.

దినప్రతికీ మంజీరా నదీజలాలు ఎంపు చేయడంద్వారా జంటనగరాల ప్రజల నీటి అవసరాలను వాటర్ వర్క్స్ శాఖ తీర్చ గలుగుతున్నది.

1980లో బాదు లక్షిం జనాభాకు మంచి నీటి అవసరాలను తీర్చడానికి గండిపేట చెరువును నిర్మించారు. ప్రస్తుతం జంట నగరాల జనాభా 22 లక్షలకు పెరిగి పోయింది.

రక్షణ నిబంధనల క్రింద ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

శ్రీకాకుళం జిల్లా బహదూరపల్లి లోయలో ఇద్దరిని గత గురువారం దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

అరెస్టుచేయబడిన ఇద్దరిలో ఒకరైన పత్తుపల్లి లక్ష్మణరావు మాదేపేట అర్బన్ మార్కెట్సు లైసెన్సు (గ్రూపు నాయకుడని మాదవముఖ్యి గన్నిహిత అనుచరుడని రివాల్వర్ అందిపట్ల లభించినదని రెండవ వ్యక్తిపేరు పొక్కిలి కామరాజు అనీ అతను లక్ష్మణరావు సన్నిహిత అనుచరుడని అతనివద్ద కత్తి లభించినదని ఇక్కడికి సమాచారం అందింది.

24 గుడిసెల దహనకాండ

గ్రామ మునసబు అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

కర్నూలు జిల్లా పాణ్యం గ్రామ పరిధిలో గ్రామ మున్సిఫ్‌తోసహా 80 మంది గత శనివారం 24 గుడిసెలతోసహా పేద పైగల గదిని తగులబెట్టారని తెలుస్తున్నది.

ఇక్కడికి అందిన అధికార సమాచారాన్ని అనుసరించి ఈ దహన కాండవల్ల 7 వేల రూపాయల నష్టం జరిగింది. ఏలాంటి ప్రాణ నష్టం లేదు. గ్రామ మున్సిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తరిగి ఎట్టి గొడవలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఆ గ్రామంలో ఉంచారు.

ప్రధాని వచ్చేలోగా నగరంలో రోడ్ల మరమ్మతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

జంటనగరాలలో రోడ్ల మరమ్మతు పనులను మునిసిపల్ కార్పొరేషన్ పెద్ద పెట్టున ప్రారంభించింది.

గడచిన ఒకటిన్నర మాసాలుగా జంటనగరాలలో తురిసిన వర్షాలవల్ల నగరంలోని రాదారు అన్ని రోడ్లు దెబ్బతిన్నాయి.

నీకింద్రాబాద్‌లోని ఆలిపాంట్ క్రిస్టి మరమ్మతు చేస్తారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 17వ తేదీన నగరానికి రానున్నందున ఈ లోగానే నగరంలోని రోడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయాలని మునిసిపల్ కార్పొరేషన్ సంకల్పించింది.

చిలకలగూడా మార్కెట్‌కు రేపు శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

నీకింద్రాబాద్‌లోని చిలకలగూడాలో 81 లక్షలతో నిర్మించే మునిసిపల్ మార్కెట్టుకు ముఖ్యమంత్రి దెంగళరావు ఈనెల 12వ తేదీన శంకుస్థాపన చేస్తారు.

ఈ మార్కెట్‌లో నిర్మాణానికి రెండు మూడు సంవత్సరాలు పడుతుంది కాబట్టి చిలకలగూడాలో తాత్కాలికంగా 100 స్టాల్స్‌ను నిర్మిస్తున్నారు. వాటికి గూడా ముఖ్యమంత్రి అదేరోజు ప్రారంభోత్సవం చేస్తారు.

అదు అంగాల ఏకకం క్రింద మునిసిపల్ కార్పొరేషన్ కొత్త మార్కెట్లను నిర్మిస్తున్నది. వాటిలో దేగమే చిలకలగూడా మార్కెట్. కీలిలో అన్ని ఆధునిక సౌకర్యాలతో 237 దుకాణాలుంటాయి. కాస్త, ఇతర వాహనాలు నిలుపుకొనేందుకు స్థలం. కోల్డ్‌స్టోరేజ్ యూనిట్, త్యాగుడు కేంద్రాలు, పోస్టాఫీసు మొదలయినవి కీలిలో ఉంటాయి. ఈ మార్కెట్‌లో 14 దుకాణాలుంటాయి. మొండా మార్కెట్‌లో నడచే స్థలాలను దురాక్రమణ చేసిన వర్తకులను అక్కడినుండి బాగా చేయించారు. వాటికి చిలకలగూడా మార్కెట్‌లో తాత్కాలికంగా నిర్మించే స్టాల్స్‌ను ప్రత్యేకించారు. ఈ తాత్కాలిక మార్కెట్ నిర్మాణానికి రెండు లక్షలు ఖర్చవుతున్నది.

గురువాయూర్ ఏనుగుల పోషణ సమస్య

మద్రాస్, నవంబర్ 10 (పి.టి.ఐ)

గత 22 సంవత్సరాలుగా పాలిన 300 టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి గురువాయూర్ దేవాలయ యాజమాన్యానికి తమిళనాడు ప్రభుత్వం అనుమతిస్తూ వచ్చింది. కాని ఈ ఏడవ వరిధాన్యం కొనుగోలుకు అనుమతి ఇవ్వనిరాకరించింది.

ఈ దేవాలయానికి గల 18 ఏనుగుల మందను పోషించడానికి దేవాలయం ఇతర అవసరాలకు ఈ ధాన్యం అవసరమైనందున, దేవాలయ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయాన్ని కోరింది.

మనదేశంలోకెల్లా ఎత్తైన వయస్సుగల పాలపైన ఏనుగు ఈ దేవాలయం వద్ద ఉన్నది. ఈ ఏనుగు పేరు కేశవన్. గత సంవత్సరం దీనికి గజరాజు అనే బిరుదునిచ్చి గౌరవించారు.

ఉభయ కాంగ్రెస్‌ల విలీనంపై ఊహాగానాలు తగవు

తమిళనాడు సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

మధురై, నవంబరు 10 (పి. టి. ఐ)

తమిళనాడులో అధికార కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్‌ల విలీనంలో బాలుపాట్టికి సంబంధించిన ఏ సమస్యపైనా నిర్ణయాలు గైకొనే అధికారం రాష్ట్ర పార్టీ సర్వసత్తాక సమావేశాలకే ఉందుందని తమిళనాడు సంస్థ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. కామరాజ్ నేడిక్కడ అన్నారు.

ఉభయ కాంగ్రెస్‌ల విలీనానికి సంబంధించి అనుకూలంగా గానీ ప్రతికూలంగా గానీ ఎవరు ఎట్టి తీర్మానాలుగానీ జరిపినా దాని ప్రకటనగాని ప్రయోజనకరం కాదని అన్ని పేర్లలో పార్టీ సభ్యులను తప్పుదోవ పట్టించడానికి మాత్రమే ఉపయోగిస్తాయని ఆయన అన్నారు.

ఆసియాపసిఫిక్ దేశాల సమైక్యతకై చవాన్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ)

పేదరికాన్ని తొలగించి కష్టించి పని చేయడానికి సమైక్యతతో ఆసియా ఆఫ్రికా దేశాలను విడిగా మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు కోరారు. శాంతి సంప్రదాయ సంస్థను ఆయన నేడు ప్రారంభించారు.

దేశీయ స్వాతంత్ర్యం సముపార్జించుకున్న దేశాలు, వర్ధమాన రాజ్యాలు పరస్పరం, ఉమ్మడిగా సాధించుకోవడానికి ఈ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ దేశాల సమక్షంలో అలీనరాజ్యాలు ఇంతవరకు పాటించిన విధానాలకు సుస్థిరత్వం చేకూరాలని ఆయన అన్నారు.

ఆర్థిక అసమానతలు నేటి ప్రపంచంలో ఆసియాఫ్రికా ప్రజల సమిష్టిచర్యల్ద్వారా మాత్రమే సూచన ప్రపంచవ్యవస్థ ఏర్పడగలదని శ్రీ చవాన్ అన్నారు.

పేర్కొన్న రాజ్యాలకు మధ్య ఎన్నో లక్ష ఉంటాయి. న్యాయమైన పరిష్కారం లభించేలేనని ఆయన అన్నారు.

నేటి రాత్రి ఆకాశవాణిద్వారా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ.)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ దేశ ప్రజలనుంచిరేపు శనివారం రేపు రాత్రి 8 గంటలకు ఆకాశవాణిలో ప్రసంగిస్తారు.

ప్రధాని సందేశాన్ని ఆకాశవాణి కేంద్రాలన్నీ ప్రసారం చేస్తాయి.

మధ్యప్రదేశ్ గ్రామంలో సతీసహగమనం

దేవా, నవంబర్ 10 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్‌లో ఛతర్‌పూర్ జిల్లాలోని బర్జీ గ్రామంలో 46 ఏళ్ల మహిళ మరణించిన తన భర్త పార్థివదేహానికి దహన సంస్కారాలు చేస్తున్న సమయంలో చితి మంటలలో దూకి మరణించినట్లు ఇక్కడికి ఆలస్యంగా అందిన వార్తలవల్ల తెలిసింది.

తీగలవేణిలో ఎలుగుబంటి దాడి: ఒకరి మృతి

కేసముద్రం, నవంబరు 10

వరంగల్ జిల్లా కేసముద్రం గ్రామానికి అరు కిలోమీటర్ల దూరంలోగల తీగలవేణి గ్రామంలో ఇటీవల ఇందారపు సోమయ్య అనే వ్యక్తి ఎర్రమట్టి కొరకు అడవి ప్రాంతానికి వెళ్ళి వస్తుండగా దారిలో రెండు పిల్లలతో గల ఎలుగుబంటి అతనిపై బడి తీవ్రంగా గాయపరిచింది. చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తీసికొని వెళుతుండగా అతడు మరణించాడు. ఇంతకుముందు ఈ ఎలుగుబంటి ఇద్దరిని గాయపరిచింది. ఈ విషయంపై ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనై ఉన్నారు.

మహిళలకు బస్సు చార్జీల తగ్గింపు

ప్రధానిరాక సందర్భంగా 15నుండి 21 వరకు ప్రత్యేక సౌకర్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 10

ఈ నెల 17 వ తేదీన నగరంలో ప్రధాని పాల్గొనే వివిధ కార్యక్రమాలకు హాజరు కాదలచే మహిళలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి రావడానికి వీలుగా రోడ్డు రవాణా కార్పొరేషన్ వారు కన్సెషన్ చార్జీలను తీసుకొంటారు.

మహిళలు తమ స్వస్థలాల నుండి హైదరాబాద్ నగరానికి రావడానికి తిరిగి వెళ్లడానికి ఒక చార్జీ తెలియచేయాలని ఈ కన్సెషన్ సౌకర్యాన్ని పొంద దానికి జిల్లా సంక్షేమ అధికారి నుండి ప్రధాని కార్యక్రమాలకు హాజరయ్యే నిమిత్తం హైదరాబాద్‌కు వస్తున్నట్టు వారు సర్టిఫికెట్ పొందాలి. ఈ నెల 15నుండి 21 వరకు మహిళలు ఒకే చార్జీలో నగరానికి రానుపోను సౌకర్యాన్ని పొందవచ్చును 17 వ తేదీన నగరంలోని బస్సులనే కాక జిల్లాల నుండి నగరానికి వచ్చే బస్సుల సంఖ్యను కూడా పెంచుతారు.

నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమం

మంత్రి రాజారామ్ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

పాత నగరంలోని పరేడర్వాజా వద్ద నేడు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ నగర పారిశుద్ధ్య ఉద్యమానికి ప్రారంభోత్సవం చేశారు. 50 మంది బాలంటీర్లతో మంత్రి రోడ్లను శుభ్రం చేశారు.

17 రోజుల ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలలో భాగంగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య ఉద్యమాన్ని ప్రారంభించింది.

తమ ఇళ్లు వాకిళ్ళను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనే అలవాటును ప్రజలు పెంపొందించుకోవాలని నగరాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత కార్పొరేషన్‌తో పాటు ప్రజలది కూడానని మంత్రి రాజారామ్ వివరించారు.

ఈ కార్యక్రమానికి చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ కె. వి. కేశవులు మాట్లాడుతూ పీడులలో చెత్త వేయడాన్ని చేసే వారిని మునిసిపల్ కార్పొరేషన్ శిక్షించాలని శిక్షకులు కుష్ఠు రోగుల బెడదను కార్పొరేషన్ తొలగించాలని వారికి తగిన చర్యలను రూపొందాలని సూచించారు.

రోటరీ మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్రబాబర్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.చంద్రశేఖరరావు, స్థానిక యువకుడు సాబిర్ నయాజ్ ప్రసంగించారు. అడిషనల్ కమిషనర్ ఆర్. ప్రసాదరావు కృతజ్ఞతలు చెప్పారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో నగరంలోని అన్ని సర్కిల్స్‌లో పారిశుద్ధ్య ఉద్యమాన్ని ప్రారంభించారు. గాంధీనగర్ సమీపంలోగల పటేల్‌నగర్ వద్ద మాజీ మేయర్ బి.నరసింగరావు ఈ ఉద్యమానికి ప్రారంభోత్సవం చేశారు. వారంరోజులపాటు ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తారు.

తూర్పుజర్మనీతో 10శాతం మేరకు వాణిజ్య విస్తరణ

నచ్చేసంవత్సరానికై ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి.టి.ఐ)

ప్రస్తుతం బెర్లిన్‌లోగల వారతవాణిజ్య ప్రతినిధివర్గం వారాంతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి తూర్పు జర్మనీ భారతదేశంమధ్య 1976లో వాణిజ్యాన్ని పదిశాతం పెంచుతారు. ఈ ఒప్పందం ప్రకారం మొత్తం వాణిజ్యం 1105కోట్ల రూపాయలమేరకుంటుంది. ఉభయదేశాలమధ్య వాణిజ్యాన్ని పెంచడానికి ఇటువంటి అంగీకరించాయి వచ్చేసంవత్సరం భారతదేశం తూర్పు జర్మనీకి ఇంజనీరింగ్ సామగ్రిని చేతి వస్త్రాలను, ఇనుపఖనిజాన్ని ఎగుమతి చేస్తుంది.

దశలవారీగా గ్రామాల అభివృద్ధి

మంత్రి లక్ష్మణదాసు సూచన

ఏలూరు, నవంబరు 10 (హి.స.)

గ్రామాలలో పరిశుభ్రతను పెంపుచేయడానికి అధికారులు ప్రత్యేకంగా కొన్ని గ్రామాలను "దత్తత" చేసుకోవాలని పంచాయతీ మంత్రి శ్రీ బాకరావు లక్ష్మణదాస్ పిలుపునిచ్చారు.

పంచాయతీరాజ్ చట్టాలపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణదాస్ గ్రామాలన్నిటిని ఒకేసారి అభివృద్ధి చేయలేకపోవడానికి బదులు ఎక్కువ కార్యక్రమం చేపట్టకుండా, చేపట్టవలసిన కార్యక్రమం చేపట్టకుండా మంచిని సలహా ఇచ్చారు.

పశ్చిమబెంగాల్‌లో 25కు గ్రామాలకు రోడ్లు నిర్మించే కార్యక్రమం పోలీసులు, ప్రజలు చేపట్టారని, ఇలాంటి "శ్రమదాన్" కార్యక్రమాలు రాష్ట్రమంతటా జరుగాలని ఆయన సూచించారు.

పంచాయతీరాజ్ చట్టాలను పునస్కరించుకొని పశ్చిమగోదావరిజిల్లాలో రెండు వ్యయంలో 120 అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినందుకు మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

నగరంలో పోలీసుల కవాతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

నగరంలో ఇటీవల జరిగిన సంఘటనలు ఉద్రిక్తతలు దృష్టిలో ఉంచుకొని పోలీసులు నగరంలో కవాతు నిర్వహించారు. ఈ కవాతు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగిసింది. ఈ కవాతులో 300 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ కవాతు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగిసింది. ఈ కవాతులో 300 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ కవాతు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగిసింది. ఈ కవాతులో 300 మంది పోలీసులు పాల్గొన్నారు.

క్యాప్‌స్టన్ కాల్చేవారికి

అందిన రాగిమోజా దివ్య ప్రతిమ చిత్రాలు

1 2 6

18 సెం మీ X 15 సెం.మీ సైజు అర్థబోర్డుపై తిరిగి ముద్రించిన 18వ శతాబ్ద ఆరంభంలో చేయబడిన రాజస్థాని చిత్రాల చిన్న ప్రతిమలు మీకోసం. రీటేకేర్ పద్ధతి ప్రత్యేకంగా పేకరించిన అదిమ చిత్రాల నుంచి ఈ (సెట్) తీసుకోబడినవి. అవి ఎట్టు మీవద్దగలవు!

వీటిలో ఏ ఒక సెట్టైనా కావాలంటే, 5 కార్డ్ క్యాప్‌స్టన్ సిగరెట్ పెట్టెలను, లేదా పూర్తి 6 పెట్టెలై 30 కార్డ్ పెట్టెలను పంపండి.

ఈ రెండవ కూపన్‌ని నింపి, ఒక స్వంత-చిరునామా గ్రాఫ్ స్టాంప్ అతికించిన 20 సెం మీ X 15 సెం.మీ కనీసపు సైజు కవరుతో (కేవలం పేలు పాంప్) శ్రద్ధతీసుకుని మాకు పంపండి.

ఈ సెంట్స్ యొక్క పంపిణీ 15 నవంబరు 1975 తరువాత ఆరంభంఅగును.

ఈ అవకాశం 15 డిసెంబరు 1975 వరకు లేక నరుకు ఉచ్చుంతవరకే.

ఈ లైనప్పుటే కత్తిరించండి

ఇదిగో... కార్డ్ క్యాప్‌స్టన్ సిగరెట్ పెట్టెలు మరియు ఒక స్వంత చిరునామాతో స్టాంప్ అతికించిన (కేవలం) కవరు ఈ చిరునామాకు పంపండి

లేక పెట్టెలుగా రాగిమోజా చిన్న ప్రతిమ చిత్రములు, రాజు తయారీ పెంచగలే పంపండి.

★ 1. పంచమ రాగిణి
★ 2. రాగ శ్రీ
★ 3. రాగ సామంతార్
★ 4. రాగ సుగ్రీవ
★ 5. రాగ భూపాలి
★ 6. రాగ సుధారి

పేరు.....
(పెద్ద అక్షరములలో)
చిరునామా.....
(పెద్ద అక్షరములలో)

ఈ కూపన్‌ని
I. T. C. Limited,
Post Box No. 12,
Vishakapatnam-530 001
18 నుండి 20 కిమ్మటలోపు వారికుంచి కూపన్‌లు అందుకోవలసిన.

ఈ లైనప్పుటే కత్తిరించండి

CAPSTAN MEDIUM

క్యాప్‌స్టన్ మీడియం— ఒక విధంగా మేలైనది అతిపెద్ద.

CMC—1175R. TEL VI

పశ్చిమాసియా పరిస్థితి క్లిష్టంగా మారినట్టు సిరియా ఉపప్రధాని ప్రకటన

భారతదేశ సందర్శనకు ఐదు రోజుల మకాంపై ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి.టి.ఐ)

పశ్చిమ ఆసియా పరిస్థితి సిరియా ఉప్పందం తర్వాత ప్రమాదకరంగా క్లిష్టంగా మారిందని సిరియా ఉపప్రధాని విదేశాంగ మంత్రి అబ్దుల్‌హలీమ్ ఖాదమ్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఖాదమ్ ఐదురోజులపాటు భారత దేశాన్ని సందర్శించడానికై ఇక్కడికి వచ్చారు. ఉభయ దేశాలకు ప్రయోజన కరమైన అన్ని అంశాలపై తాము భారత విదేశ వ్యవహారాల మంత్రి వై. బి. చవాన్‌తో చర్చలు జరుపగలమని ఆయన తెలిపారు. తమ రాక భారత సిరియా స్నేహ సంబంధాలను మరింతగా బలపరచగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సిరియా భారత దేశాలు రెండు అలీన దేశాలలో ప్రముఖ పాత్రను వహిస్తున్నాయని సామ్రాజ్యవాదం, జియోనిజం, వలస పాలనను నిర్మూలించడం, ఉభయదేశాల ప్రజల అభివృద్ధిని సంక్షేమాన్ని సాధించడం వీటిధ్యేయమని ఆయన తెలిపారు.

ఖాదమ్‌కు విమానాశ్రయంలో చవాన్ అరబ్‌దేశాల దౌత్యప్రతినిధులు ఈజిప్టు చార్జిడ్ అఫేర్స్ స్వాగతంచెప్పారు. భారత ప్రజలకు సిరియా ప్రజల శుభాకాంక్షలను ఖాదమ్ తెలియచేశారు.

చవాన్ అరునెలల క్రితం సిరియాను దర్శించారు. అప్పుడు ఉభయ దేశాల స్నేహ సంబంధాలను బలపరచుకోవడానికి నిర్ణయించారు.

భారతదేశం సిరియాకు సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నది. సిరియాలో ట్రాక్టర్ పరిశ్రమను అభివృద్ధికి తోడ్పడటానికి ఇటీవలనే భారత దేశంలోని ఒక సంస్థకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. సిరియాలో ఇంజనీరింగ్ పరిశ్రమను అభివృద్ధికి భారతదేశం సహాయాన్నికోరే అవకాశాలున్నాయి. ఖాదమ్‌సిరియా అధ్యక్షునినుండి ప్రధానికి రాష్ట్రపతికి ప్రత్యేక సందేశాన్ని తీసుకొని వచ్చారని తెలుస్తున్నది.

ఖాదమ్ రేపు కాంగ్రెస్ అధ్యక్షులు బారువా, ఉక్కుపరిశ్రమలశాఖ మంత్రి నందజిత్ యాదవ్‌ను కలుస్తారు; 13 వ తేదీన ఆగ్రాను సందర్శిస్తారు. తర్వాత రక్షణ మంత్రితో చర్చలు జరుపుతారు.

పాదిలిలో పేదలకు భూముల పంపిణీ

హైదరాబాదు, నవంబర్ 10

కోస్గి, ఆంధ్ర ప్రజాళికా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జయప్రద నవంబరు 9 న పాదిలిలోని తాలూకా కార్యాలయంలో జరిగిన ఉత్సవంలో 2200 మంది పేద ప్రజలకు 4500 ఎకరాల భూమి, ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. యాజమాన్యపు హక్కుపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, భూములు పొందినవారు స్వయంగా సేద్యం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తిచేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ నారాయణస్వామి ప్రసంగిస్తూ వ్యవసాయ పరికరాల నిమిత్తం, రుణాలు ఇవ్వడం ద్వారా భూమిలేని పేదలకు సహాయపడడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. పాదిలిలో తాలూకా అనుపత్రిని మంజూరు చేయాలని సమితి అధ్యక్షుడు శ్రీ యస్. కాశిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పెదకర్మ

వై. వెంకయ్య

వయస్సు 58 సంవత్సరాలు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ 1.11.75 మరణించారు.

12వ రోజు కర్మ సికింద్రాబాద్ రామ్‌గోపాల్‌పేటలో ఇంటి నెం. 3/140లో 12-11-1975 తేదీ మధ్యాహ్నం 1.00 గంటకు జరుగును.

ప్రకటించిన వారు

వై. జానకిరామ్ అండ్ బ్రదర్స్

(ఆర్-5795)

సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై స్ప్రేయర్ల సరఫరా

హైదరాబాద్ నవంబరు 10

రాజేంద్రనగర్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రామారెడ్డి అధ్యక్షతన ఇటీవల సమితి విస్తరణ అధికారులు, సమితి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ రామారెడ్డి మాట్లాడుతూ సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలో ఇంతవరకు సమితిలోని 32 గ్రామాల నుండి 1411 మంది సభ్యులుగా చేరారని తెలిపారు.

ఈ మాసాంతంవరకు మిగతా అన్ని గ్రామాల నుండి ఇంకా సభ్యులను చేర్పించాలని ఆయన సమితి అధికారులను, విస్తరణాధికారులను కోరారు.

వాలమూరు, చంద్రనగర్, లింగంపల్లి తూకట్‌పల్లి పంచాయతీలలోని సన్నకారు రైతుల పరిస్థితులను పరిశీలించి 50 శాతంసబ్సిడీలపైస్ప్రేయర్లు మంజూరు చేయడానికి సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు.

వాణిజ్య, సహకారబ్యాంకుల ద్వారా సన్నకారు రైతులకు రుణాలను ఇప్పించడానికి సమితి అభివృద్ధి అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.

సహాయ వ్యవసాయ అధికారి శ్రీ సింహారెడ్డి మాట్లాడుతూ పదమూడువరి, గొధుమ, కుసుమల చిన్నతరహా వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేయాలని గ్రామాభివృద్ధి అధికారులను కోరారు.

ఏనుగుల ధర తగ్గలేదని మంత్రి వివరణ

మద్రాస్, నవంబర్ 10

ఏనుగుల ధర తగ్గిపోతున్నట్టుగావచ్చిన వార్తలను తమిళనాడు అటవీశాఖ మంత్రి శ్రీ ఇ. పి. రామన్ నేడు ఖండించారు.

శాసన సభలో ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ ఆయన మార్చి నెల 19 న జరిగిన ఒక వేలంలో 11 ఏనుగుల అమ్మకం వలన సుమారు 60 వేల రూపాయలు లభించినట్టు చెప్పారు.

14న ముఖ్యమంత్రి వేడ్చెల్ సందర్శన

వేడ్చెల్, నవంబరు 10

వేడ్చెల్‌లో ఈ నెల 14 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తదితర మంత్రులు పర్యటన జరిపి ఇక్కడ కొత్త ఆరోగ్య శిబిరం, సూపర్ బజార్, హరిజన కాలనీలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఇండ్లస్థలాలకు పట్టాలను పంచిపెడతారు. ఇక్కడ పంచాయతీ సమితి ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది.

పరంగల్లు జిల్లాడైరీపర్ల సంఘం భవనానికి శంకుస్థాపన

హైదరాబాదు, నవంబరు 10

వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ యస్. రాయ్, సెప్టెంబరు 8 న నుబేదారీలో వరంగల్లు జిల్లా డైరీపర్లసంఘం కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డైరీపర్ల సమస్యలు ప్రసంగిస్తూ వారి సంఘం చిన్నదే అయినప్పటికీ జీవాల కరువు నివారణ సహాయనిధికి 1016 రూపాయలు విరాళముగా ఇవ్వగలిగారని అన్నారు. వారి సమైక్యతను ప్రశంసించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటయ్య ప్రసంగిస్తూ ఈ భవన నిర్మాణంలో జిల్లా అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బీదప్రజలకు వస్త్రాల పంపిణీ

హైదరాబాద్, నవంబర్ 10

వందాయల్‌రాష్ట్రశాఖ మంత్రి శ్రీయల్. లక్ష్మణదాస్, సెప్టెంబర్ 8 సనెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితిలోని తొన్నవాడ గ్రామంలో మహిళామండలి నిర్వహణలోని బాల్వాడికి చెందిన పేద బాలబాలికలకువస్త్రాలు పంపిణీచేస్తూజిల్లా పరిషత్తుల పంచాయతీసమితికి చెందిన సాధారణ నిధులలో 5 శాతం మొత్తాన్ని మహిళా మండలి భవననిర్మాణానికి వెచ్చించేయవచ్చునని అన్నారు.

మహిళా మండలుల ద్వారా వినియోగదారుల అత్యవసర సరుకుల పంపిణీ చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు. అంతకుముందు మంత్రి కామాక్షిశాలు దేవాలయాన్ని సందర్శించారు.

దర్శిలో పట్టాల పంపిణీ

హైదరాబాద్, నవంబర్ 10

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా ఒంగోలు జిల్లారెవెన్యూ అధికారి శ్రీ యస్. లక్ష్మీనారాయణ దర్శిలోనవంబరు 6న దర్శితాలూకాలోని వెనుకబడిన వర్గాలకు 310 భూమి సేకరణ పట్టాలు 223 ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

ప్రకాశంజిల్లా పంచాయత్‌రాజ్ రజతోత్సవాల కన్వీనర్ శ్రీ ఆర్. మహేందర్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రభుత్వంతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

క్రేన్ సహాయంతో నాచు తొలగింపు

ఏలూరు, నవంబరు 10 (హి.స.)

కొల్లేరులో కొట్టుకపచ్చే గుర్రపుడెక్క (నాచు) తొలగింగటానికి ప్రభుత్వం ఆరోగ్యశాఖ ప్రత్యేక క్రేన్‌ను తెప్పించింది. ఈ గుర్రపుడెక్క పెదఎడ్లదాడి వంతెనక్రింద పేరుకుపోవటంతో నీటి ప్రవాహం ఎదురుతన్ని బుడమేరులో వరదలు సంభవిస్తున్నందున అధికారులు తీవ్రశ్రద్ధ కనబరిచారు. రోజుకు 8 గంటలసేపు ఈక్రేన్ పనిచేసి గత 15 రోజులుగా ఈ నాచును తొలగిస్తున్నది.

ఈ నాచు తొలగింపునకు సుమారు రెండులక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

గడ్డి, ఊక, చొప్పుతో అతిచౌకగా గృహ నిర్మాణ సామగ్రి

జోగ్లెట్ పరిశోధనా సంస్థ మాజీ డైరెక్టర్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ.)

పనికిరాని కాగితాలు, జనపనార ఇత్యాదులతో ఇళ్ళ కప్పులను నిర్మించడానికి ఉపయోగించే వాటర్‌ప్రూఫ్ బోర్డులు తయారు చేయవచ్చునని, పూరిఇళ్ళకన్న ఈ బోర్డులతో పైకప్పులు ఏర్పాటు చేసిన ఇళ్ళు చాలా ప్రయోజనకరంగా ఉంటాయని జోగ్లెట్‌లోని ప్రాంతీయ పరిశోధన సంస్థ మాజీ డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎన్. అయ్యంగార్ చెప్పారు అన్నారు.

తక్కువ వ్యయంతో ఇళ్ళ నిర్మాణం అనే అంశంపై ఇక్కడ జరిగిన గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ పైవిషయం చెప్పారు.

ఊక, తొన్నచొప్పు, ఎండుగడ్డి చెరకు గడలపిప్పి, పనికిరాని చెక్కముక్కలు, ప్రతి, పొగాకుకాడలు, కొమ్ములు ఇత్యాదులతో అతిచౌకగా గృహోపకరణ సాధన సామగ్రిని తయారు చేసుకొనవచ్చునని ఆయన చెప్పారు.

మహావీర నిర్వాణ సమారోహసమితి ఆధ్వర్యంలో సభ

హైదరాబాద్ నవంబర్ 10

సంవత్సరం పాటు జరిగిన భగవాన్ మహావీర నిర్వాణ ఉత్సవాల ముగింపు సందర్భంగా నిన్న ఇక్కడ గాంధీస్మారక భవన్‌లో విశ్వహిందూ పరిషత్ భగవాన్ మహావీర నిర్వాణ సమారోహ సమితి సంయుక్త ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఇందేరావు తులకర్ణి మహావీరుని బోధనలలో గల ఔన్నత్యాన్ని వివరించారు. స్వామి చిన్మయానంద, మునిప్రతాప సాగర్‌జీ మహారాజ్ తదితరులు సభలో ప్రసంగించారు. అనేక మంది జైనులు, తదితరులు సభకు హాజరైనారు. సమారోహ్ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీఖరాస్ జైన్ అతిథులకు స్వాగతం చెప్పారు. సమారోహ్ సమితి అధ్యక్షుడు శ్రీతోకారసీలాల్‌జీ కాపాడియా వందన సమర్పణ చేశారు.

ఆసియాదేశాలమధ్య స్నేహ సహకారాలు పెంపొందాలని నూరుల్ హసన్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ)

ఆసియాఖండ దేశాలమధ్య సహకారాన్ని, పరస్పర సహాయాన్ని పెంపొందింపవలసిన అవసరం గురించి కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడిక్కడ నొక్కిచెప్పారు. ఈ దేశాల మధ్య సహకారం, పరస్పర సహాయాలు పెంపొందడంవల్లఈ ప్రాంతంలో ఏరోజు కార్యాలు ఎదురౌతున్న సమస్యలను సులభంగా పరిష్కరించుకోవడానికి వీలౌతుందనీ ఆదే సందర్భంలో నూతన మానవ ప్రపంచ వ్యవస్థ ఆవిర్భావానికి ఆసియా ప్రాంతదేశాలు మరింత సానుకూలమైన కృషి చేయ సాధ్యపడుతుందని శ్రీహసన్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి విద్యాపైజ్ఞానికసంస్థ (యునెస్కో) ఆసియా దేశాల జాతీయ కమిషన్‌ల ఆరవ ప్రాంతీయ సదస్సుకు నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ నూరుల్ హసన్ పైనిదంగా అన్నారు.

ఆసియాఖండంలోని పద్దెనిమిది దేశాల ప్రతినిధులు యునెస్కో నిపుణులు పలువురు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. బయటిదేశాలనుండి కూడా పరిశీలకులు పాల్గొంటున్నారు.

యునెస్కో సభ్యదేశాలమధ్య, ఆసియా ప్రాంతజాతీయకమిషన్‌ల మధ్య సహకారం గురించిన వివిధ అంశాలను ఈ సదస్సుచర్చిస్తుంది.

ఆసియా ప్రాంతదేశాల ఆలోచనలలో కొంత సారూప్యం గలదని ముఖ్యంగా ఈ దేశాలు దాదాపు ఒకేరకమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయనీ అయినప్పటికీ ఈ దేశాల మధ్య సంప్రదాయమైన పరస్పర సంబంధాలు కరువైనాయనినూరల్‌హసన్ అన్నారు. ఈ సంబంధాలు చెడిపోవడం వల్లనే ఈ ప్రాంతంలో బలసమాలయుగానికి అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. గతంలో ఉన్న ఈసంప్రదాయబద్ధమైనసంబంధాలను పునరుద్ధరించుకోవడానికి ఈ దేశాలు కృషిని ప్రారంభించాయని ఈ కృషిని తీవ్రతరంచేయవలసిన అవసరంగలదని ఆయన అన్నారు.

ప్రజల జీవన పరిస్థితులను పెరుగుపరచడానికి ఆధునిక విజ్ఞానాన్ని, సాంకేతిక శాస్త్రాన్ని వినియోగించే ప్రయత్నంలో భారత ప్రభుత్వం నిమగ్నమైఉన్నదని విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ అన్నారని హిందుస్థాన్ సమాచార్ తెలుపుతున్నది.

యునెస్కో ఆధ్వర్యంలో జరుగుతున్న ఆసియాదేశాల జాతీయ కమిషన్‌ల 6 వ ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఐదుగురుదేశాలలో జీవనస్థితిగతులు మెరుగుపరచడానికి యునెస్కో ప్రయత్నసహిత కృషి చేస్తున్నదని శ్రీ హసన్ అన్నారు.

ఆసియాదేశాలలో పెరిగిన కమ్యూనికేషన్లను మెరుగుపరచడానికి తగు ప్రయత్నాలు జరగడం లేదని, ఇందుకుపరస్పర సహకారం అవసరమని ఆయనఅన్నారు.

ఆసియాదేశాలలో నూతన సమాజ నిర్మాణానికి కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు.

నవంబరు 15 వరకూ జరిగే ఈ సమావేశానికి 18 దేశాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు.

ఇజ్రేల్ వ్యతిరేక తీర్మానాన్ని బలపరిస్తే సహాయం రద్దు

అమెరికా సెనేటర్ హెచ్చరిక

బోస్టన్, నవంబర్ 10 (ఎ.పి)

ఇజ్రేల్‌ను యూదుల రాజ్యంగా నెలకొల్పడానికి కారణమైన జయోనిజం ఉద్యమాన్ని, జాతి వివక్షణావిధానంగా చిత్రిస్తూ ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన దేశాలకు అమెరికా ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తుందని సెనేటర్ జాక్సన్ నిన్నఇక్కడ ఒక సభలో హెచ్చరించారు.

సమితిలో వోటింగ్ జరిగినప్పుడు ఏ దేశాలు ఆ తీర్మానాన్ని బలపరుస్తూ వోటు చేస్తాయో కనిపెడుతూనే ఉంటాం. అలా వోటు చేసిన దేశాలను గుర్తించవలసి అమెరికా విదేశీ సహాయంపై సెనేటులో చర్చ జరిగినప్పుడు వాటికి సహాయం లభించకుండా చేస్తాం అని కూడా జాక్సన్ హెచ్చరించారు.

ఈ తీర్మానంపై ఐక్యరాజ్యసమితిలో నేడు వోటింగ్ జరగవలసి యున్నది.

ఈ వోటింగ్‌లో పాల్గొనే దేశాలలో 50శాతంపైగా దేశాలు అమెరికా సహాయాన్ని పొందుతున్నాయనీ, తీర్మానానికి అనుకూలంగా వోటుచేసిన దేశాలకుసహాయం లభించకుండా చేస్తామనీ ఆయన అన్నారు.

జాక్సన్ ఇజ్రేల్‌ను గట్టిగా సమర్థించే వారిలో ప్రముఖులు.

ముంగికోటపాడు వాసులకై జంటనగరాలలో 20 వేల ఇళ్ల నిర్మాణం

పట్టణాభివృద్ధి సంస్థ కార్యక్రమంపై సరోజినీపుల్లారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10

పట్టణాభివృద్ధి సంస్థ తలపెట్టిన కార్యక్రమంక్రింద జంటనగరాలలో ముంగికి పేటవాసులకోసమై 20 వేల గృహాలు నిర్మించనున్నట్టు సంస్థ అధ్యక్షురాలు, శాసన సభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి ప్రకటించారు.

నెరాబాద్‌కాలనీ సంక్షేమసంఘం తన గౌరవార్థం ఇటీవల ఇక్కడిఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆమె పైవిధంగా ప్రకటించారు.

సంస్థ రెండవసమావేశ కార్యక్రమం క్రింద రాజధాని నగరాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దే పథకాన్ని చేపట్టుతామని ఆమె అన్నారు.

తమిళనాడులో చేసినట్టుగా హైదరాబాద్‌లో వెంటనే గుర్రపు పందాలపై నిషేధం విధించాలని ఆమె ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును విజ్ఞప్తి చేసారు. గుర్రపు పందాలపిల్ల పశ్చాత్తరగతికుటుంబీకులు ఆర్థికంగాదెబ్బతింటున్నారని ఆమె అన్నారు.

డాక్టర్ కే.ఎ. మోహనరావు అధ్యక్షత వహించారు. శ్రీమతిసరోజినీపుల్లారెడ్డిని అభినందిస్తూ శ్రీయుతులు సంతమూరి రామారావు కె. ఎ. రెడ్డి, సి. హెచ్. సత్యనారాయణ, కీలం రామకృష్ణారావు, వస్త్రగిరీ, రాజమంత్రాచారి, బంద్రప్రకాశ్ శర్మ, జగన్నాథశర్మ, క్యాపుటెంపర్ ప్రభృతులు ప్రసంగించారు.

కృష్ణా జిల్లాలో యువజన వారోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 10

విజయవాడలోని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యాన నవంబరు 14 నుండి 19 వరకు కృష్ణా జిల్లాలో యువజన వారోత్సవం నిర్వహిస్తారు.

నవంబరు 14న బాల దినోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా పిల్లల వాడ, గుడివాడ, నందిగామ, సూపాడు మీదులోని గ్రామాలకు ఉపేక్షలలో ఆయా పలు చిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. డ్రేయింగ్, పెయింటింగ్‌లో పోటీలనిర్వహిస్తారు. పబ్లిసిటీవ్యాన్‌లో గ్రామీణ కలయికలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

నవంబరు 15న బర్లపాడులో కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఏ. కోటేశ్వరరావు 8 రోజులపాటు జరిగే యువజన శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తారు. బర్లపాడులో జయధీరర్ యువజన క్లబ్ భవన నిర్మాణానికి యువజన సేవా శాఖ సహాయక గ్రాంటుగా రు. 2000లు మంజూరు చేసింది. కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎం. సి. మహాపాత్ర దీనికి శంకుస్థాపన చేశారు. నవంబరు 17న విజయవాడ సబ్‌కలెక్టరు శ్రీ ఎ.పి.యస్. రెడ్డి స్నాతకోపన్యాసము ఇస్తారు. పంచాయతీ సమితిలో 17 విద్యాకేంద్రాలు, 34 రేడియో గ్రామీణ పోర్టబుల్స్ ప్రారంభోత్సవం చేస్తారు. పెద్దాపురం బాలల అభ్యుదయ ప్రయోజనార్థం మచిలీపట్నంలో పైపురేటింగ్, వాల్‌ప్లోయింగ్ సంస్థ నిర్వహించడానికి కృష్ణాజిల్లా పెద్దాపురం బాలల సర్వీస్ సహకార సంఘానికి గ్రాంటుగా 5 వేలు మంజూరు చేశారు.

నవంబరు 19న విజయవాడ మునిసిపల్ స్టేడియంలో యువజనుల బాలల సామూహిక ఉరేగింపు జరుగుతుంది. ఈ కాలంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో తెలుగు తల్లి బలనచిత్రాన్ని ప్రదర్శిస్తారు.

సుఖప్రసవంలో పుట్టిన పిల్లలకు సుఖజీవనావకాశం

ప్యారిస్, నవంబర్ 10 (రాయిటర్)

ప్రసూతిగృహం కళ్ళుగా తల్లిదండ్రుల ఇష్టప్రకారం పెద్దపిలుపునకులిగిఉండి శిశువులు ప్రసవించు ప్రజలంతా ఉన్న సమయంలో సుఖప్రసూతిద్వారా కలిగిన బిడ్డలు తమ జీవితాలలో చిన్నతనంనుండే ఆరోగ్యాన్ని ఔన్నత్యాన్ని పొందుకొనగల్గుతారనిసర్వేలో వెల్లడైనట్టుప్రధానమన్త్రి జాక్వెస్ చిరాక్ డేనియల్ రాపోర్టు ఇటీవల తెలియజేశారు.

ఇట్టి ప్రశాంత పరిస్థితుల్లో జన్మించిన 120మంది బాలుర జీవితాలను గురించి ఆయన సర్వేజరిపి తమపరిశోధన సారాంశాన్ని తెలియజేశారు.

డేనియల్ రాపోర్ట్ ప్రఖ్యాతిపొందిన ప్రసూతి వైద్యుడు ఫ్రెడరిక్ లెబోయర్‌కు చెందిన ఆస్పత్రిలో జన్మించిన మొదటి 120మంది బాలల ప్రవర్తనా వైఖరిని పరిశీలించారు. ఆయన ప్రకటించిన "ప్రశాంత ప్రసూతి" విధానం వైద్యులందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది.

జోగిపేటలో పంచాయతీరాజ్ రజతోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

జోగిపేట, నవంబర్ 10

జోగిపేట-అందోలు మేజర్ పంచాయతీవారు పంచాయితీరాజ్ రజతోత్సవాల సందర్భములో గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈసమావేశానికి మెదక్ జిల్లా యం. యల్. సి. శ్రీ యస్. లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ గ్రామరాజ్య పరిపాలన సక్రమంగా కొనసాగనిదే రామరాజ్యంస్థాపన అసాధ్యమని అన్నారు. సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి. గాలయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశమునకువందలాది ప్రజలు అందోలు-జోగిపేట పుర ప్రముఖులు, పంచాయితీ ఇన్చార్జి శ్రీ జి. రాంలు బ్లాకు ఎ.డి.ఓ., తహసీలుదారు శ్రీ శంకర్‌రావు మొదలగువారు హాజరైనారు. మహాత్ములు జాతి శ్రేయస్సు దృష్ట్యా గ్రామ పంచాయితీలు ముఖ్యపాత్రవహించగలవనిఅన్నారు. ఈనాడు మన ప్రభుత్వము గ్రామపంచాయితీలకు ప్రాముఖ్యం ఇవ్వడము జరుగుతున్నది. మన ప్రధానమంత్రి 20సూత్రాల ఆర్థికకార్యక్రమము ప్రకారము దేశములో అన్ని గ్రామముల రూపురేఖలు మారగల పని ఇందుకు ప్రజలుసహకరించాలి. సద్వినియోగపరచుకోవలసిన అవసరమని అన్నారు.

అధికార వికేంద్రీకరణద్వారా ఈనాడు మన గ్రామాలను బాగుచేసుకొనే అవకాశము ఎంతేని ఉన్నదని అన్నారు.

గ్రామ పంచాయితీ ఆదాయ, వ్యయ పట్టికను ఇ. ఓ. పంచాయితీ ఆఫీసర్ శ్రీ జి. రాంలు చదివి వినిపించగా అందరూ కరతాళధ్వనులు చేశారు.

ఈ సమావేశములో శ్రీ వి. లక్ష్మణ్ ప్రసాదు, శ్రీ యం. నారాయణ, శ్రీ బి. గాలయ్య మొదలగువారు ప్రసంగించారు.

పంచాయితీ సభ్యులు శ్రీ యం. నారాయణ ధన్యవాదముల అనంతరం సమావేశము ముగింపబడినది.

19 నవంబర్ వరకు

రామకృష్ణ 70ఎంఎంలో

ఉదయం ఆటలు నేడు.

10.00, 2.00, 6.00, 9.45

గ. 11 నుండి 1 గంట వరకు ఫ్లాషులు ప్రారంభింపబడినవి

జ. పి. సిప్పీ సమర్పించు

షాక్

(70 ఎం.ఎం. ఆల్ ఇండియా బాక్సాఫీస్)

దర్శకత్వం. సంపత్‌కుమార్.

హేమమాలిని, అమితాబ్‌బచన్.

జయసుధ, అమ్జద్‌ఖాన్

సత్యరాజ్ 2.30, 6.00, 9.30

సప్తే సినిమాస్

రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

రంజిత్ మూవీస్

చీకటి-వెలుగులు

(పాస్‌పోర్ట్ కలరీ)

కా: కృష్ణ, జాజీశ్రీ, అప్పారావు

నోయల్ అమర్

పద్మప్రియ కిరణ్‌కుమార్

కృష్ణ నాగార్జున

శ్రీకాంత్ మల్కాంగిరి

జి. ఆర్. భాస్కర్ పొడుకొండ

18వ సంయుక్త చిత్రం

రోజూ 3 ఆటలు

2.30, 6.15, 9.30

ప్రభాత్

రోజూ ఉ. 11.30 గం.లకు

"బిల్లమ్మ బిల్లోడు"

పాటలు, పద్యములతో పగటివేషాలు

కమల్

రోజూ ఉ. 11.00 గం.

అత్యుగారపం

కా. ఎ. సాక్షిప్రసాదరావు, సంగీత.

సంగం

(పాత్రలో కంటినూ, [illegible])

11, 12, 13 తేదీలలో

రోజూ ఉ: 11.15 గంటలకు

ఉంచుమ్మా బొట్టుపెడతా

కా. [illegible]

శాంతి

రోజూ ఉదయం 11.30 గం.

నీడలేని ఆడది

(కలర్)

కా. ప్రభ, నరసింహరాజు.

అమెరికాలోనూ: అనుగనగా ఒక తండ్రి

వెంకటేశ్వర మార్నింగ్ షో

11, 12, 13 తేదీలలో

ఉదయం 11-30 గంటలకు

రాజవరుటం

(పరిక్రాంతలాసి)

సత్యశ్రీ ఎన్. టి. రామారావు, లక్ష్మీలో పద్మ, గుమ్మడి, పద్మనాభం, కన్నాంబ

శ్రీనివాస 35MM మార్నింగ్ షో

11, 12, 13 తేదీలలో

ఉదయం 11-45 గంటలకు

ఆస్తిపరులు

నాగేశ్వరరావు, జాజీశ్రీ, జయలలిత, జ్యోత్స్న.

నేడు 82 వ రోజు

పిక్చర్‌హౌస్

(సరికొత్తకాపీ)

నటరత్న, పద్మశ్రీ ఎన్. టి. రామారావు కాంతారావు, దేవిక, సావిత్రి, జాజీశ్రీ, రాజనాల

శ్రీనివాస-ఉప్పల్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30 గం॥

తదుపరి మాట్లు:

అమెరికాలిలకలగూడ

—వాణీలక్ష్మి థియేటర్ రిలీజ్

నేడు 180వ రోజు

జీవనజ్యోతి

కీ॥ శే॥ యన్.టి.రామారావు కీ॥ శే॥ విజయనిర్మల

దర్శకత్వం: కె. విశ్వనాథ్

విజయలక్ష్మి-అబిడ్స్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30.

జనతాపిక్చర్స్ రిలీజ్

3వ వారం

నాటకీయత సమర్పించు

'ఫియర్ ఈజ్ దికీ'

(పానాపెక్స్ అండ్ సెక్సికలర్)

బాక్సీమోమన్, జూడీకెంబల్

శ్రీనివాస-కేఎం.ఎం

నారాయణగూడ, హైదరాబాద్

3 ఆటలు: 3.30, 6.30, 9.30.

అడ్వాన్స్ బుకింగ్: 12 నుండి 2 గంటలు

4 నుండి 6 గంటలు.

శివ వారం

ఏకయాసంబ్ సమర్పించు

జాన్ హెచ్‌ర్‌హై

(ఈస్ట్‌మన్ కలర్)

ప్రేమ్‌నాథ్, నీలాలక్ష్మి, కిశోర్‌కపూర్, ఇఫ్తికార్, రంజన్ ప్రేమ్‌నాథ్

జమ్‌రుద్ 3.30, 6.30 9.30,

అలంకార్—సరంగల్

9వ సంయుక్త వారం

ఫిల్మ్‌నగర్

సన్యాసి

(ఈస్ట్‌మన్‌కలర్)

మనోజ్‌కుమార్, హేమమాలిని, ప్రేమ్‌నాథ్ ప్రాణ్, అరుణాఇరాని, ప్రేంచోప్రా

రాయల్ ప్రశాంత్

శ్యామ్ సుధ

రోజూ 3 ఆటలు 3.00, 6.15, 9.30

ప్రకాశ్—సుల్తాన్

సెప్టే సినిమాస్

రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

రంజిత్ మూవీస్

చీకటి-వెలుగులు

(పాస్‌పోర్ట్ కలరీ)

కా: కృష్ణ, జాజీశ్రీ, అప్పారావు

నోయల్ అమర్

పద్మప్రియ కిరణ్‌కుమార్

కృష్ణ నాగార్జున

శ్రీకాంత్ మల్కాంగిరి

జి. ఆర్. భాస్కర్ పొడుకొండ

18వ సంయుక్త చిత్రం

రోజూ 3 ఆటలు

2.30, 6.15, 9.30

దాసరి నారాయణరావు

దేవుడే దిగివస్తే

దీపక్ హైదరాబాద్ అమీర్‌పేట్

రోజూ 3 ఆటలు: 3.00, 6.00, 9.30

మూర్తాశ్రీ మందిర్—సరంగల్

సుటరాజ్ సుటరాజ్

మహబూబ్‌నగర్ కరీంనగర్

పిక్చర్ ప్యాలస్ నిజామాబాద్-(లీజ్స్)

నిజామాబాద్ నిజామాబాద్

విజయవంతమైన

14వ సంయుక్త చిత్

10వ సంయుక్త వారం

శాంతి
ఎయిర్ కూల్డు, హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
జి. ఆర్. టాకీస్ హనుమాన్
హనుమకొండ మహబూబ్‌నగర్

30వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

సమతా అండ్
జేబుదొంగ
అత్యధికులకు
కథ: వి. ఆర్. యాచేంద్ర
కె. చటర్జీ
కథా రచనం: వి. మధుసూదనరావు
లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

సంగం
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్
భవాని భారత్
బాణాపేట మహబూబ్‌నగర్
శ్రీబాలాజీ
సిద్దిపేట
పొజిన్యా ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

(సరికొత్త ప్రింటు)
ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, అంజలి, కాంతారావు, టి. సూర్యకుమారి, కె. శ్రీ, పద్మశ్రీ నాగయ్య
సాగర్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-00, 6-00, 9-30

33వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

సుందర్శన్-
ఎయిర్ కూల్డు, హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్
కాకతీయ వరంగల్
భాస్కర్ నల్గొండ శ్రీనివాస మిర్యాలగూడ

విజయవంతమైన 5వ సంయుక్త వారం



చలనచిత్రములు శ్రీసారథి చలన కంబైన్స్
పోటరాముడు
దర్శకుడు: ఆర్. నిర్మలప్రసాద్
వెంకటేశ్ ప్యారడైజ్
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
నవీన్-వరంగల్ అశోక్-నిజామాబాద్
అడ్వాన్స్ బుకింగ్: "వెంకటేశ్" 11 నుండి 1 గంట, 4 నుండి 6 గంటలు "ప్యారడైజ్" ఆటల వేళల్లో.

విజయవంతమైన 9వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

శ్రీ వీరకృష్ణ ఫిల్మ్స్
కె. వెంకటరామరెడ్డి సమర్పణలో రవిరాజ్ కంబైన్స్
సంతానం-సౌభాగ్యం
కథ: కేశవజయరామ దర్శకత్వం: డి. ఎస్. ప్రకాశరావు
బాలాజీ చిత్రాణి రాఘవమహల్
మహబూబాబాద్ సికింద్రాబాద్ ఖమ్మం
ప్రభాత్-నిజామాబాద్

వర్గరహిత సమాజ స్థాపనకై కృషి చేయాలని ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 10 (పి.టి.ఐ)

శ్రమపడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి దేశాన్ని ఆర్థికంగా రాజకీయంగా ప్రజాస్వామికంగా పటిష్ఠమొనరించుకోవాలని ఇందునిమిత్తం ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విజ్ఞప్తి చేశారు.

ఎన్నిక కేసులో తాను గెలుపొందినందుకు అభినందనసూచకంగా తనవివాస గృహం వద్దకు బ్యాండు మేళాలతో ఊరేగింపుగా వచ్చిన ఢిల్లీ బ్యాండువాద్యకారుల సంఘం సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆమె పై విధంగా విజ్ఞప్తి చేశారు.

వివిధ రంగాలలో దేశాన్ని పటిష్ఠమొనరించే కృషి ఎల్లవేళలా జరగవలసి ఉందని ఆమె అన్నారు. దేశాన్ని పటిష్ఠంగా స్వావలంబనగలదిగా రూపొందించుకోగలిగితే దేశ ఆర్థిక, రాజకీయ రంగాలను ప్రజాస్వామిక, సాంఘిక వ్యవస్థలను పటిష్ఠం గావించుకోవలసి ఉందని ఆమె అన్నారు.

ఐకమత్యమే బలమన్న నామెత అక్షరాలా వాస్తవమైనదని ఆమె అన్నారు. దేశవ్యవస్థను అన్ని కోణాలలోనూ పటిష్ఠమొనరించడానికి అటువంటి బలం అవసరమని వివిధ విశ్వాసాలు, మతాలను గౌరవిస్తూనే ఐక్య కృషి సల్పడంద్వారా అట్టి బలాన్ని పుంజుకోవచ్చని ప్రధాని ఇందిర అన్నారు.

తాను అవలంబిస్తున్న విధానాలు, అవలంబిస్తున్న కార్యక్రమాలు దేశానికి ఆత్మవిశ్వాసం స్వావలంబన గలవిగానూ, అప్పిరకాల నరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనగలిగానూ చేయడానికి స్వదేశీ విదేశీ శక్తుల ఒత్తిడులకు లొంగకుండా ఉండేలా చూడటానికే ఉద్దేశించినవని శ్రీమతి గాంధీ అన్నారు.

దేశంలో పేదరికాన్ని, అస్పృశ్యతను నిర్మూలించడం ద్వారానే ప్రజలలో ఐకమత్యాన్ని సాధించవచ్చని తాను విశ్వసిస్తున్నట్టు ఆమె చెప్పారు.

సమాజంలో దారిద్ర్యం, అస్పృశ్యత, మతమౌఢ్యం, సాంఘికార్థిక అసమానతలు ఉన్నంతవరకూ ప్రజలమధ్య ఐక్యతకు భంగం వాటిల్లే ప్రమాదం గలదని ఆమె అన్నారు. అందుచేత ఈ దురాచారాల నిర్మూలనకు పోరాటం సాగించవలసిన బాధ్యత నేటి యువతరంపైన గలదని ఆమె అన్నారు.

మన వాయకులు ఉద్దేశించినవర్గరహిత కులరహిత సమాజస్థాపనకునిర్విశ్రామకృషి జరపాలని ఇంతవరకు స్వాతంత్ర్య ఫలితాలను అనుభవించలేకపోయిన కోట్లాది మంది దేశప్రజలకు అట్టి సమాజస్థాపన ద్వారా తగు అవకాశాలను కల్పించాలని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. ఇందుకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఆమె అన్నారు.

స్వయం సమృద్ధికి రైతుల కృషి

రత్నసభాపతి సూచన

రేవల్లె, నవంబర్ 10

కేంద్ర సహకారభూమి తనఖాబ్యాంకు అధికారి శ్రీ బి. రత్నసభాపతి ఇటీవల రేవల్లె తాలూకా సహకారభూమి తనఖా బ్యాంకుమ తదితర సహకార సంస్థలను తనిఖీచేశారు.

స్థానిక ఎ.పి.ఆర్. ప్రభుత్వకళాశాలలో జరిగిన సభలో శ్రీ సభాపతి ప్రసంగిస్తూ సహకార సంస్థలు కేవలం భూసారపరిరక్షణ కార్యక్రమాలకే కాక కోళ్లు, గొర్రెల పెంపకం, పండ్లమొక్కల పెంపకంలాంటి లాభదాయకమైన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం నుండి బంజరుభూములను పొందిన సన్నకారు రైతులకు తమ సహకారం అందచేస్తామని ఆయన హామీఇచ్చారు. రైతులువ్యవసాయ రంగంలో స్వయంసమృద్ధిని సాధించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కేవగిరిరావు ఈ సభకు అధ్యక్షతవహించారు. స్థానిక సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీ మండలిసుబ్రహ్మణ్యం అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీచిట్టి వెంకటేశ్వరశర్మ వందన సమర్పణ గావించారు.

తిమ్మానగరం అభ్యుదయ యువజన సంఘం

బాన్సువాడ, నవంబర్ 10

బాన్సువాడ తాలూకా తిమ్మానగరం అభ్యుదయ యువజన సంఘం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో నూతనకార్య వర్గం ఏర్పాటైనది. అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మయ్య ఉపాధ్యక్షుడు శ్రీ టి. నారాయణ కార్యదర్శి శ్రీ బి. అనంతయ్య సంయుక్త కార్యదర్శి శ్రీ టి. బాబులు. కోశాధికారి శ్రీ బి. లక్ష్మయ్య కార్యవర్గసభ్యులు శ్రీ శ్రీ బేవరి సీమయ్య, శ్రీ బెగరినారాయణ దిగజాంపైనయ్య తదితరులుఎన్నికైనారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press, 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K. R. Nandagopal I.M.E.E. Editor Gora Sastry.

గవర్నర్ సింగ్‌తో అజ్ఞాత నాగాల చర్చలు ప్రారంభం

షిల్లాంగ్, నవంబర్ 10 (పి.టి.ఐ)

ఈశాన్య రాష్ట్రాల గవర్నర్ ఎల్.పి. సింగ్‌తో అజ్ఞాతనాగాల ఆయుధ సభ్యుల ప్రతినిధివర్గం నేటి ఉదయం రాజభవన్‌లో మొదటి విడత చర్చలు ప్రారంభించారు. అజ్ఞాత నాగాల ప్రతినిధివర్గానికి కెలియాలె నాయకత్వంవహించారు. గవర్నరుకు ఈ చర్చలలో అయన ప్రత్యేక సలహాదారు ఎం. రామున్ని నాగాలాండ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జోసెంగ, ఈశాన్య భారత వ్యవహారాలను చూచే కేంద్ర హోంమంత్రిత్వ విభాగం అధికారి ఎం.ఎల్. కంపానీ సహాయకులుగా వ్యవహరించారు.

కొత్తగూడెంలో యువజనోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 10

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, కొత్తగూడెంలో పంచాయతీరాజ్ రజతోత్సవాలలోభాగంగా నిర్వహించబడిన బాలలు, యువజనోత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ నేడు దేశ భవిష్యత్తు బాలలు, యువజనులపై చాలా వరకు ఆధారపడివున్నదని అన్నారు.

అతిథిగా స్పీకర్ కాలక్షేపం అనుక్షణాలోని ఆవరణలో బాల్ సెమంట్స్ బాకుకు కంచుస్థాపన చేశారు. 2 నెలల పాటు నిర్వహించబడిన కుటుంబనియంత్రణ శిబిరం ఆది సమావేశంలో స్పీకర్ ప్రసంగించారు. ఈ శిబిరంలో 2,100 శస్త్రచికిత్సలను నిర్వహించారు.

జవాహర్ బాలభవన్‌లో 13వ బాలల దినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

జవాహర్ బాలభవన్ బాలల దినోత్సవాన్ని ఈనెల 14వ తేదీ వగలు 5.30 గంటలకు ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో జరుగుతుంది.

బాలభవన్ బాలలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.

రామకృష్ణమఠం స్వామి రంగనాథానంద ప్రధాన అతిథిగా పాల్గొంటారు. శ్రీ బి.పి.ఆర్. విఠల్ బహుమతులను పంచుతారు.

పంచాయతీరాజ్ సంస్థల పాత్రపై భాట్టం ఉద్బోధ

నల్లగొండ, నవంబర్ 10

పేదలు, ధనికులమధ్య అంతరాలను తొలగించి సాంఘికన్యాయసాధనకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలనిరాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ఉద్బోధించారు.

నల్లగొండజిల్లా మిర్యాలగూడాలో ఇటీవల పంచాయతీ నూతన భవనానికి అయన ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా అన్నారు. ఈ భవన నిర్మాణానికి 30వేల రూపాయలు వ్యయమయింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ శ్రీ పి.ఎ. విలియమ్స్ అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి స్వాగతం చెప్పారు.

అంతకు ముందు పదివేలమందితో జరిగిన ఒక ఊరేగింపులో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ పి. రాజరత్నం, శ్రీ బి. కృష్ణారెడ్డి, కుమారి కమలమ్మ, శ్రీ నిమ్మల రాములు, శ్రీ కె. రంగారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి పంచాయితీ భవనానికి శంకుస్థాపన

హుజూర్‌నగర్ సమితిలోని గడ్డిపల్లి పంచాయితీ భవనానికి మంత్రి శ్రీ బాట్టం శ్రీ రామమూర్తి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ కె. రోంకారం, శ్రీ జితేంద్రరెడ్డి, డాక్టర్ గోపాలరెడ్డి, శ్రీ పి. రాజరత్నం ప్రభృతులు ప్రసంగించారు.

వనపర్తిలో ఆంధ్రాబ్యాంకు శాఖ ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, నవంబర్ 10

ఆంధ్రాబ్యాంకు 498వ శాఖను ఇటీవల వనపర్తిలో ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాసరిపత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహించారు.

రహత్
రోజూ ఉ. 11-00 గం.
భువనసుందరికథ
కా. ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, వాణిశ్రీ, సత్యనారాయణ.

సుదర్శన్-35 ఎం.ఎం
11, 12, 13 తేదీలలో
రోజూ ఉ॥ 11-15 గంటలకు
ధర్మపత్ని
కా. జగ్గయ్య, మంజుల, దేవిక.

సుదర్శన్ 70 ఎం ఎం
11, 12, 13 తేదీలలో
రోజూ ఉదయం 11-15 గంటలకు
సుపుత్రుడు
కా. నాగేశ్వరరావు, లక్ష్మి, అంజలి.

సాగర్
11, 12, 13 తేదీలలో
ఉదయం 11-00 గం.
శ్రీవారు మావారు
కృష్ణ, వాణిశ్రీ, అంజలి, కృష్ణంరాజు, పద్మనాభం.

నేడే చూడండి నేడే చూడండి
రోజూ 3 ఆటలు ఉ. 2-30, 6-15, 9-30

యన్.వి.సుబ్బరాజు సమర్పణలో
యన్.వి.యస్. పొడక్షన్స్
చిట్టెమ్మ-చిలకమ్మ
నిర్మాత: అల్లూరి వెంకటరాజు దర్శకత్వం: పాలవరపు బ్రహ్మానందరావు
ఇందులో: యస్.వి.సుబ్బారావు, కృష్ణప్రసాద్, పుండరీకాక్షయ్య, రమాప్రభ, అల్లూరి వెంకటరాజు, పద్మనాభం, నిర్మల, సూర్యకాంతం, రాజబాబు, యస్.వి. రంగారావు, సూర్యకాంతం, మహాలక్ష్మి, రాజబాబు, యస్.వి. రంగారావు
సంగీతం: పి. సుశీల
కథ, మాటలు, పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి
ఛాయాగ్రహణం: కె. రామలింగయ్య
కళ: కె. వి. రమణ
నృత్యం: శివశంకర్, పద్మ, లలిత
ఎడిటింగ్: కె. సత్యనారాయణ
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, దాశరథి, కొసరాజు, కొనకళ్ల, కోపల్లి, సి. నారాయణరెడ్డి
నేపథ్యగానం: పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, పి. బి. శ్రీనివాస్, ఘంటసాల, యస్. పి. బాలు, యల్. ఆర్. ఈశ్వరి, పి. బి. శ్రీనివాస్, ఘంటసాల, యస్. పి. బాలు
ఫైట్స్: రాజు, రాజశేఖర్, రాజు, రాజశేఖర్